వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 25, జనవరి, 2023 | 16 పేజీలు




## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.. 2లో..

# చాలీచాలని వేతనాలతో.. అవస్థలు

**ఉద్యోగ భద్రతతో పాటు పనికి తగిన వేతనం చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్ల డిమాండ్**






2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : చాలీచాలని వేతనాలు, ఉద్యోగ భద్రత లేదు. నెలవారీగా వేతనాలు రావు, సర్వీస్ క్రమబద్ధీకరణ అవుతుందనే నమ్మకం లేదు. సమస్యల పరిష్కారానికి చేస్తున్న ఆందోళనలకు స్పందన లేదు. తీవ్ర పనిభారం, నిత్యం ఎన్నో పనుల్లో మునిగి తేలుతూ కాలం వెల్లదీస్తున్నారు గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లు. బతుకు బండి లాగేందుకు మల్టీపర్పస్ వర్కర్లుగా పని చేస్తున్నామే తప్ప చెల్లించే వేతనాలు ఏ మూలకు సరిపోవటంటున్నారు. 2020, ఫిబ్రవరిలో ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్‌ను గ్రామపంచాయతీలలో నియమించింది. మూడు సంవత్సరాలుగా ఆయా గ్రామాల్లో అనేక రకాల పనులు చేస్తూ సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్రను నిర్వర్తిస్తున్నారు.

## బాధితుల రక్షణే మన బాధ్యత కావాలి



2లో..

**కేసులు నమోదులో తాత్సారం తగదు**

**రౌడీయిజాన్ని ఉపేక్షించవద్దు**

**కమీషనర్ ఏవి రంగనాథ్**

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:
వరంగల్ పోలీస్ స్టేషన్‌లో ప్రజలు చేసే న్యాయపరమైన ఫిర్యాదులపై తక్షణమే కేసు నమోదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తొలిసారి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెనెట్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌ఫెక్టర్‌లు, సబ్ ఇన్స్‌ఫెక్టర్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో

## సమాజంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యతోనే రాణించాలి

16లో..



**అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక**

మహబూబాబాద్, ప్రభాతవార్త: సమాజంలో సమస్యలను అధిగమించేందుకు విద్య ఒక్కటే మార్గమని ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యతోనే రాణించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నిషేధిత మావోయిస్టు సానుభూతిపరుడు అరెస్ట్



16లో..

**కరపత్రాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం**

**డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, సిఐ రంజిత్ రావు వెల్లడి**

కాటారం, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని బొప్పారం క్రాస్ వద్ద కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఓవ్యక్తి ద్విచక్ర వాహనం(బాక్సర్) బైక్‌పై ఉదయం 10:30 నిమిషాల సమయంలో అనుమానస్పదంగా

## రామప్పను సందర్శించిన విదేశీయులు



16లో..

వెంకటాపూర్(రామప్ప),ప్రభాతవార్త:
వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో మంగళవారం విదేశీయులతో భక్తులతో సందడిగా మారింది. ఆస్ట్రేలియా దేశానికి చెందిన జిమ్మీ, మిషాలు సందర్శించగా ఆలయ అర్చకులు హరిశర్మ, ఉమాశంకర్లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

# చాలీచాలని వేతనాలతో అవస్థలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక్కొక్క మల్టీపర్పస్ వర్కర్‌కు నెలకు రూ. 8500 చెల్లిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 500 జనాభాకు ఒక మల్టీపర్పస్ వర్కర్‌ను నియమించారు. ముందుగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా పంచాయతీ అధికారులకు పంపితే వారు ఆమోదించిన మీదట గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్లను గ్రామ సర్పంచ్‌లు నియమించుకుంటారు. నెలవారీ వేతనాలు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధుల నుండి చెల్లిస్తారు. చెక్కులపై సర్పంచ్, ఉపసర్పంచ్ సంతకాలు చేసి మల్టీపర్పస్ వర్కర్స్ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. వేతనాలు కూడా నెలవారీగా రావడం లేదు. మూడు, నాలుగు నెలకొకసారి చెల్లిస్తుండడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకు ంటున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏ గ్రామపంచాయతీలో చూసినా ఒకరిద్దరు రెగ్యులర్ ఉద్యోగులు తప్ప అంతా మల్టీపర్పస్ వర్కర్లు కనిపిస్తున్నారు. 2011 జనాభా ప్రకారం ప్రతి గ్రామంలో 3-6 మంది మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వారు చేయి వేయకపోతే ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. మురుగు కాలువలు, వీధులు, మంచి నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడం, సెగ్రిగేషన్ షెడ్‌లు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల్లో పనులు చేపట్టడం, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటలకే విధులకు హాజరవుతూ రోజు 8-10 గ ంటలు కేటాయించిన పనులు పూర్తి చేస్తారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారంటే టెంట్లు, కుర్చీలు తదితర ఏర్పాట్ల పనులు కూడా మల్టీపర్పస్ వర్కర్లు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇకపోతే నిత్యావసర వస్తువుల, కూరగాయల ధరలు నింగికంటాయి. మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి. ధరలు సామాను ్యడికి అందుబాటులో లేవు. వచ్చే వేతనం సరిపోక నెలవారీగా రాక జీవనం ఇబ్బందిగా మారి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు జరగడ ం లేదని వాపోతున్నారు. వేతనాలు రూ. 8500 నుండి రూ. 22 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని తదితర సమస్యల పరిష్కారానికై మల్టీపర్పస్ వర్కర్లు సిఐటియు నాయకులు పలుమార్లు ఆందోళన చేపట్టారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు అందజేసినప్పటికీ సమస్య సమస్యగానే మిగిలిందని ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో జనాభా పెరిగిన నేపథ్యంలో అదనంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమిస్తే ఉన్న వారిపై కొంత పనిభారం తగ్గనుంది. వేతనాలను పెంచి నెలవారీగా చెల్లిస్తే తప్ప మల్టీపర్పస్ వర్కర్లుగా చేరేందుకు ముందుకొచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. సరిపడా వర్కర్లు లేకపోవడంతో గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. జనాభా పెరగడం, గ్రామాల్లో పనులు అధికమవడంతో సర్పంచ్‌లు, కార్యదర్శులు కూడా ఉన్న వారితో సకాలంలో అన్ని పనులు పూర్తి చేయించలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వేతనాలను పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని పలువురు మల్టీపర్పస్ వర్కర్లు కోరుతున్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## కుట్టు మీషన్ల పథకంపై ముఖ్యమంత్రి ప్రశంసలు.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు..

**జనగామ ప్రతినిధి, పాలకుర్తి, కొడకండ్ల, ప్రభాతవార్త;**

మహిళా సాధికారత, ఆర్థిక ఎదుగుదలే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పంచాయిత్‌రాజ్, గ్రామీణా అభివద్ధి మరియు గ్రామీణా నీటి సరాఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దీనోత్సవాన్ని పురస్కరించుకుని పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈమేరకు కొడకండ్ల మండలంలో ఏర్పాటు చేసిన కుట్టు మీషన్ల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.. తెలంగాణాలో మెట్ట మొదటి పైలట్ ప్రాజెక్ట్ చెపట్టిన కుట్టుమీషన్ల పథకంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసలుచేశారని మహిళల అభివృద్ధికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను మరింత కల్పించాలని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణా మహిళలకు సంక్షేమాలు, రుణాలు అందుతున్నాయన్నారు. అలాగే పాలకుర్తి అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రేద్ధ తీసుకున్నారని, పాలకుర్తి ఆలయాచరిత్ర చాలగొప్పదన్నారు. పురాతన ఆలయాలు, కవులకు జన్మరిచ్చిన పాలకుర్తి అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాతున్నాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రా వ్యాప్తాంగా పల్లేలు పచ్చగా కలకలలాడుతూ ఉన్నయని రాబోవు బడ్జెట్‌లో పల్లేలకు అధిక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తామని సూచించారు. అనంతరం కంటి వెలుగు శిభిరాలను పరిశీలించారు. జాతీయ బాలికల దీనోత్సవంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలికలతో జాతీయ బాలికల దీనోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, బాలికలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిదంగా పాలకుర్తి కి చెందిన పలు సంక్షేమ పథకాలను మంత్రిప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డీఆర్‌డీఏ రామ్‌రెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షులు కందూరు వెంకటేశ్వరరెడ్డి, ఏంపీపీ జ్యోతి, ఏఎంసీ చైర్మన్ రాము, సర్పంచ్ బిందు, తిదితరులు ఉన్నారు.





# బాధితుల రక్షణే మన బాధ్యత కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పదించడంతో పాటు చట్ట పరంగాను, న్యాయపరమైన ఫిర్యాదులపై అధికారులు కేసులు నమోదు చేయడం ద్వారా ఫిర్యాదులకు పోలీసులపై నమ్మకం కలుగుతుందని, అలాగే రానున్న రోజుల్లో గతంలో కన్నా 50 శాతం నుండి నూరు శాతం అధికంగా పోలీస్ స్టేషన్లలో ఫ్రీ రిజిస్ట్రేషన్ జరగాలని, ముఖ్యంగా మహిళలపై జరి గే నేరాలతో పాటు భూ కబ్జాలు, తీవ్రంగా కొట్టిన కేసులు, రౌడీయిజంపై వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి కేసులను నమోదు చేయాలని, కొన్ని సందర్భాల్లో పోలీసులు కఠినంగా వ్యవహరించకుంటే ప్రజలకు న్యాయం చేయలేమని అధికారులు చట్ట పరంగా విధులను నిర్వహిస్తూనే, స్పష్టమైన, కఠినమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందని, ముఖ్యంగా అధికారులు ఒక సమస్యను పరిష్కరించకుంటే వంద సమస్యలు మీ ముందు ఉంటాయని, వ్యక్తిగత క్రమశిక్షణతో ఉంటూ నిబద్ధతతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. శాంతి భద్రతల అంశాలపై ప్రస్తావిస్తూ ఆస్తి దొంగతనం కేసులకు సంబంధించి అధికారులు ఇకపై జరిగిన పూర్తి ఆస్తినష్టం వివరాలను కేసు వివరాల్లో పొందుపరచాలని, దొంగతనాలకు పాల్పడిన నేరరస్థులను గుర్తించడంతో పాటు, నాన్ బెయిల్ వారెంట్లు, సైబర్ క్రైం నిందితులను పట్టుకోవడం కోసం డివిజన్ల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ఈ బృందాలు లా అండ్ ఆర్డర్, సిసి పోలీసులతో సమన్వయ పరుచుకుంటూ నిందితులను పట్టుకోవాల్సి ఉంటుందని, ముఖ్యంగా ఎవరైనా ఎలాంటి నేరానికి పాల్పడిన వారిపై రికార్డు పరంగా కేసులను నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో వారు ఎలాంటి నేరానికి పాల్పడిన పీడియాక్టు క్రింద కేసులు నమోదు చేయడం సులభం అవుతుందని మిస్సింగ్ కేసుల్లోని వ్యక్తులను గుర్తించేందుకుగాను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయబడుతుందని, స్టేషన్ అధికారులు నమోదయిన ప్రతి కేసులోని ప్లాన్ ఆఫ్ యాక్షన్ అనుసరించాలని, అలాగే డిసిపిలు, ఏసిపిలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు తమ పరిధిలో నమోదయిన కేసులను ఎప్పటికప్పుడు సమీక్ష జరపాలని, భూకబ్జా కేసుల్లో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని లేకుంటే చర్యలు తప్పవని, అలాగే వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా, మార్ఫింగ్ చేసిన వాహదారులపై చీటింగ్ చేసులు నమోదు చేయడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వాహనదారుల వాహనాలను సీజ్ చేసి మైనర్ డ్రైవర్లు, వాహన యజమానులపై చార్జీషీట్ వేయాలని, ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలిగించే ఆటోలపై చెక్ రిపోర్టులను రాసి రోడ్డు రవాణాశాఖకు అప్పగించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు వెంకటలక్ష్మి, సీతారాం, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్, సురేష్‌కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గోపా నడికూడ మండల నూతన కమిటి

**నడికూడ, ప్రభాతవార్త:**

గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోషియేషన్ హన్మకొండ జిల్లా కమిటి ఆద్వర్యంలో నడికూడ మండల నూతన కమిటిని ప్రకటించడం జరిగింది. మండల అద్యక్షడుగా గోడిశాల రంజిత్ కుమార్ గౌడ్, ప్రదానకార్యదర్శిగా గోడిశాల శ్రీకాంత్ గౌడ్, ఉపాద్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, సహాయక కార్యదరి ్శ బాల్నె శ్రావణ్ గౌడ్, కోశాదికారి గోడిశాల జితెందర్‌గౌడ్, కార్యవర ్గ సభ్యులు గోడిశాల శ్రీదర్, రామక్రిష్ణ, మార్క అరవింద్ గౌడ్ లను ఎన్నుకున్నట్టు జిల్లా అద్యక్షుడు చిర్ర రాజు గౌడ్ తెలిపారు. మండలంలోని గౌడ కులస్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా గోపా కమిటి పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నడికూడ మండల నూతన కమిటి సహకరించిన జిల్లా కమిటికి కృజ్ఞతలు తెలిపారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ మండలం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కనకాల సదానందం నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామి సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు సోలరాజు గణపతి, సోల రవి, వేణు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక



**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం(టీఆర్ఎస్‌కెవి అనుబంధం) జిల్లా కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా అధ్యక్షుడు కంజర్ల భాస్కర్(వర్ధన్నపేట), ప్రధాన కార్యదర్శి జన్ను శ్రీనివాస్(నర్సంపేట), ఉపాధ్యక్షుడు కాసు యాకన్న (ఖానాపురం), పొన్నం రమేష్ (దుగ్గొండి), ఎండీ పాషా (నల్లబెల్లి), ముప్పిడి రమేష్ (వర్ధన్నపేట), ఎండీ అలీ (గీసుగొండ), కార్యదర్శిగా వెంకటేశ్వర్లు (సంగెం), సంఘం నల్ల మహేందర్ (నర్సంపేట), వి కుమారస్వామి, భూక్య రవీందర్, కమిటీ సభ్యులు కే.సురేష్, గుండె యాకయ్య ఎన్నుకున్నారు.

# కాల్‌నాయక్‌తండాలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రూపాయలు 20లక్షలు మంజూరి చేశారు. ఈ మేరకు కృతజ్ఞతగా గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్ననాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవి, మాజీ సర్పంచ్ బాదావత్ సమ్మునాయక్, గుగులోతు భద్రు, స్వామి, బానోతు నర్సింహా, బిక్కు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నబోయినపల్లి నుంచి ఐలాపురం వరకు రోడ్డు వేయించాలి

### -ఎస్ఎఫ్ఐ

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త: చిన్నబోయినపల్లి నుండి ఐలాపురం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో కోకిల బాలు అధ్యక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి మోర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. చిన్నబోయినపల్లి నుంచి కొండాయి వరకు రోడ్డు సరిగా లేదని కొండాయి, దొడ్ల మల్లెల బ్రిడ్జి నాణ్యత లేకుండా కట్టడం వలన ఐలాపురం కొండాయి నుంచి విద్యార్థులుపై చదువుల కోసం ఏటూరునాగారం, ములుగు, హనుమకొండ వెళ్లాలంటే కొండాయి బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందో చెప్పలేని భయానక పరిస్థితి నెలకొందని అన్నారు. కమిషన్ల కక్కుర్తి పడి అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్ముకై నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కట్టడం వలన అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుకునే దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పూర్తి ఆదివాసులు ఉన్న ఈ గ్రామాలలో ఏదైనా అత్యవసరమైన, అనారోగ్యంగా ఉన్న ప్రజలు హాస్పటల్ పోవాలన్నా సకాలంలో చేరుకునే పరిస్థితి లేదన్నారు. వర్షాకాల సమయంలో ఐలాపురం, కొండాయి వాగులు ఉధృతంగా పొంగిపొర్లటంతో రహదారుల దిబ్బంధంతో అష్ట కష్టాల పాలవుతున్నారు అన్నారు. వర్షాకాల సమయం ముగిసే వరకు వాహనాలు అసలే




తిరగవు ప్రజలకు వర్షాకాల సమయంలో నిత్యవసర సరుకులు ఆయా గ్రామాలలో ఐలాపురం కొండాయి దొడ్ల మల్లెల సరుకులు ఉండవు అన్నారు. ప్రజలు ఏటూరునాగారం నుంచి నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలి కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్య దృష్టిలో పెట్టుకుని ఐలాపురం కొండాయి గ్రామాలలో రోడ్డు బ్రిడ్జిలు వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఆయా గ్రామస్తులు అందరు కలిపి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ, స్వామి, శివ కేశవ్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

### జాబ్ మేళాలో పాల్గొన్న 22 ప్రైవేటు కంపెనీలు

### హాజరైన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు

ఏటూర్నాగారం, జనవరి 21, ప్రభాతవార్త: సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూర్నాగారం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ ఆదేశానుశారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్) జాకారం నందు శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 ప్రైవేట్ కంపెనీలు పాలొ న్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు 784 మంది హాజరు కాగా, 399 మందిని వివిధ కంపెనీలకు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగవకాశం కల్పింస్తామని, ఎంపికైన అభ్యర్థులకు వేతనాలు రూ. 15 నుంచి రూ. 35 వేల వరకు వారి వారి అర్హతలను బట్టి సంబంధిత కంపెనీల వారు నిర్ణయిస్తారని ఏపీ వో వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో దేశీరామ్, ఏపీడీ శ్రీనివాస్, డిప్యూటీ డీఈఓ సారయ్య, డిప్యూటీ ఎస్వో లాల్, డీపీఎం సతీష్, జేడీఎం కొండల రావు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏపీఎంలు, జేఆర్పీలు, ఐటీడీఏ ఉద్యోగులు, లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ మరియు వెంకట రంగారావు, వివిధ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వృద్ధులు, మహిళలకు అవోపా చేయూత

### -ఆటో సాయంతో కంటి వెలుగు శిబిరానికి తరలింపు

కాటారం, జనవరి 24, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన శిభిరానికి వృద్ధులకు, స్త్రీలకు ఇబ్బంది అవుతుందని కాటారం యంపిడిఓ, అవోపా రాష్ట్ర కార్యదర్శి పెద్ది ఆంజనేయులు సూచనల మేరకు వారి సౌకర్యార్థం ఆటోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవోపా మండల అధ్యక్షులు మద్ది మూర్తి, కార్యదర్శి చిట్టూరి రవీందర్, కోశాధికారి దారం నగేష్ కుమార్లు వెంటనే స్పందించి ఒక ఆటోను ఏర్పాటు చేసి కాటారం గ్రామంలో ఇంటి నుంచి శిభిరానికి తరలించే ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు.




# మృతుని కుటుంబానికి పరామర్శ



కాటారం, జనవరి 24, ప్రభాతవార్త మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో బిజేపి నాయకురాలు, వార్డు సభ్యులు మేడ రజిత భర్త మేడ వెంకటరాజయ్య మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. పార్థీవదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సకినారం శ్రీహరి, నాయకులు వేముల రమేష్, లింగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు సన్మానం

కాటారం, జనవరి 24, ప్రభాతవార్త ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో కాటారం తహాశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించినట్లు ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్, మండల కన్వీనర్ మంతెన శ్రీధర్ తెలిపారు. గణపురం ఎమ్మెస్పీ మండల కన్వీనర్ ఇంజపల్లి ప్రవీణ్, మంతెన శ్రావణ్, భీమ్ రాజు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## ఉరివేసుకుని మహిళ మృతి



మంగపేట జనవరి24, ప్రభాతవార్త మంగపేట మండల కేంద్రంలోని సినిమాహాల్ రోడ్డులో నివాసం ఉంటున్న ఆజ్మీరా చందూలాల్ భార్యా వెన్నెల(32), మంగళవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. కమలాపురం గ్రామానికి చెందిన ఆజ్మీరా చందూలాల్ గత 3సంవత్సరాల క్రితం కోమటిపల్లి క్రాస్ రోడ్డులో సిమెంట్, ఐరన్ హార్డ్‌వేర్ షాపును నడుపుతున్నాడు రోజూ మంగపేట వెళ్ళి రావడానికి ఇబ్బందిగా ఉండటంతో కుటుంబ సమేతంగా మంగపేటకు వెళ్ళి అక్కడే నివాసం ఉంటున్నారు. రోజూ వెళ్ళిన విధంగానే చందూలాల్ ఉదయమే షాప్‌కు వెళ్ళి మధ్యాహ్నం ఇంటికి తిరిగి రావడంతో తలుపులు కొట్టినా తీయక పోవడంతో కిటికీలో నుండి చూడగా అతని భార్యా వెన్నెల ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ ఉండటంతో అతను గట్టిగా అరవడంతో చుట్టు ప్రక్కల వారు అక్కడకు చేరుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రవికుమార్ అక్కడ పరిసరాలను పరిశీలించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. చందూల్‌కు ఇద్దరు కొడుకులు ఉన్నారు. రాత్రి వరకు ఎటువంటి పిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

## సర్వాపూర్ సబ్ సెంటర్ పరిధిలో చురుకుగా కొనసాగుతున్న కంటి వెలుగు

### -ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి డాక్టర్‌సిరాజ్



ములుగు రూరల్, ప్రభాతవార్త: రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సర్వాపూర్ సబ్ సెంటర్ పరిధిలోని మారుమూల గ్రామాలైన అంకన్న గూడెం, జెగ్గన్నగూడెం, లాలాయ గూడెం, సర్వాపూర్ గ్రామాల ప్రజలు గత ఐదు రోజులుగా సర్వాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ప్రోగ్రాంలో 618 మందికి పరీక్షలు చేయగా 115 మందికి కళ్లద్దాలు ఇచ్చారు. 45 మందికి ఆర్డర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందత్వ రహిత తెలంగాణ కోసం కంటి వెలుగు ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో మమత హెల్త్ సూపర్వైజర్ వజ్జ ఉషకుమారి, ఏఎన్ఎంలు ఉపేంద్ర, సులోచన, అప్తల్ మీక్ అసిస్టెంట్ వినయ్‌కుమార్, ఆశాలు జి.రమాదేవి, సారలక్ష్మి, ఈశ్వరి, ధనలక్ష్మి, సోషల్ వర్కర్ రవిగౌడ్, శ్రీహరి గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, విష్ణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలను నివారించాలి



నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త నిరంతరం కరెంటు కోతలతో రైతన్నలు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరెంటు కోతలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నివారించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కొండాపూర్ శివారు. మురళీనగర్‌లో గ్రామస్తులచే మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ నాయకులు మాచర్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకుడు గట్టి క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 24గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనతో పైర్లు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లోఓల్టేజీ విద్యుత్‌ను సరఫరా చేయడంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ మోటర్లు కాలిపోతున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా పగటి పూట 12గంటల నిరంతరంగా విద్యుత్ సరఫరాను చేయాలని లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగం స్వామి, విజయ్, రమేష్, ప్రదీప్, యాకన్న, నాగరాజు, మల్లయ్య, వైకుంఠం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## నామినేటేడ్ పదవుల పందెరం!

**బరిలో నేతల సతీమణులు**

పరకాల- ప్రభాతవార్త



పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్దేశిత గడువు నెలలో ముగియనుంది ప్రస్తుతం ఆ నామినేటెడ్ పదవుల నియామకం జరగాల్సి ఉంది. కాగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వు చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీ రాజకీయ రంగంలో ఉన్న నాయకులు కొందరు తమ సతీమణులను మార్కెట్ కమిటీ బరిలో విలాసాలని పావులు కదుపుతున్నారు. ఇప్పటి నుంచే చైర్మన్ పదవి కోసం ఉవ్విళ్లూరుతున్న నాయకులు అధిష్టాన నేతను ప్రసన్నం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. గతంలో ఎంపీపీగా రాజకీయ అనుభవం ఉన్న విద్యావంతులు ఒకరైతే, మరొకరు మాజీ దివంగత నేత సతీమణి ఎమ్మెల్యేకు సన్నిహితురాలు ఇంకొకరు. అలాగే ఒక రాజీక నేత బంధువు అయిన మహిళను సైతం బరిలో నిలపాలని పోటీపడుతున్నట్లు అధికార పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. నామినేటెడ్ పదవులను సీల్ కవర్‌లో నియమించడం ఇక్కడి అధినేతకు ఆనవాయితీగా అనే గుసగుసలు వినిబడుతున్నాయి. కాగా అధినేత నిర్ణయమే ఇక్కడ శిరోధాన్యం. కానుంద=నేది పార్టీఓల చర్చించుకుంటున్నారు. ఎందుకంటే గతంలో ఒక్కడ నామినేటెడ్ పదవులు సీల్ కవర్ రావడం గమనార్హం. ప్రస్తుతం కొద్ది రోజుల్లో మార్కెట్ కమిటీ నామినేటెడ్ పదవుల నియామకం జరుగనున్న నేపథ్యంలో ఆశావాహులు తమదైన రీతిలో పావులు కదుపుతున్నారు. అధినేతను ఎలాగైనా ప్రసన్నం చేసుకోవాలని అనూహ్యామైన రతహాలో పావులు కలుపుతున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కమిటీ నియామకం అనంతరం రాజకీయ పరిణామం, పార్టీ ఉనికి పట్ల అధికార పార్టీ వర్గీయులు చర్చించుకోవడం గమనార్హం.

## ఆరోగ్య తెలంగాణనే సీఎం లక్ష్యం

పరకాల, జనవరి 24, ప్రభాతవార్త

ఆరోగ్య తెలంగాణనే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని, దృష్టి లోపాలను దూరం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ముఖ్యమంత్రి కేసిఆర్ మానవీయ కోణాన్ని ఆవిష్కరించిన ఎంతో గొప్ప కార్యక్రమమని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు-2 కార్యక్రమాన్ని పరకాల పట్టణంలో 4వ వార్డులోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఈ శిబిరంలో నేత్ర పరీక్ష చేయించుకొని కంటి అద్దాలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం వెనుక ఎలాంటి రాజకీయం లేదని, ఓట్ల కోణం అసలే లేదని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మరెక్కడా లేనివిధంగా గిన్నిస్ రికార్డును నమోదు చేసే తరహాలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ఆలోచనాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. ప్రస్తుతం సమాజంలో సామాజిక రుగ్మతగా మారిన కంటి సమస్యను పారద్రోలాలనే కృత నిశ్చయంతో 2018లోనే కంటి వెలుగుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రెండవ విడతలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అబద్దాలు పంపిణి చేసేలా విస్తృత చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన సేవలందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు. అన్ని వర్గాల వారు భాగస్వాములై కంటి వెలుగును విజయవంతం చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సోదా అనిత రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శేషు, వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ రమ్యకృష్ణ మేఘనాథ్, వైద్య మెహ్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏది?

**కంపుకొట్టే డ్రైనేజీలు**

**గుంతల మయంగా సిసి రోడ్లు**

**జెండా గద్దే వద్ద మురికి కూపం**

పరకాల-ప్రభాతవార్త

పరకాల ఎమ్మెల్యే పరకాల పట్టణంలో చేసిన అభివృద్ధి కంపు కొట్టే డ్రైనేజీలా, గుంతల మయంగా మారిన సీసీ రోడ్లు ఇరుకు రహదారులా అని 14వ కౌన్సిలర్ పరిదిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలోని పవిత్ర జెండా గద్దె ప్రాంతంలో మురికి కూపం ఏర్పడినా ఎమ్మెల్యే తీసుకున్న చర్యలు శూన్యమని ఆరోపించారు. 14వ వార్డు కౌన్సిలర్‌కు సమస్యలను తెలియ జేసినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లుదని విమర్శించారు. ఆ ప్రాంతంలోని సమస్యలను మున్సిపల్ కమిషనర్‌కు వివరించినప్పటికీ కుర్చీ



వదిలి రావడం లేదన్నారు. చోట అఫ్గర్ ఖాన ప్రాంతం నుంచి జామా మసీదుకు వెళ్లే రహదారి అద్వానంగా మారిందన్నారు. అలాగే బాలికల పాఠశాల నుంచి వెలమ వాడకు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండడంతో స్థానికులు స్వచ్ఛందంగా రహదారి కోసం తమ సొంత జాగా ఇస్తామని చెప్పిన అభివృద్ధి చేయడం లేదని తెలిపారు. చోట అఫ్గర్ ఖాన జెండా గద్దె వద్ద మురికి కూపం ఏర్పాడినా, డ్రైనేజీలలో మురికి కూరుకుపోయి కంపు కొడుతున్న పరిశుభ్రత కానరాదు. ఒకవైపు స్వచ్ఛ భారత్ కా ఈఇదా కర్ లియా అమ్ మైకు మోతె తప్ప పారిశుద్ధ్యం అంత దుర్గంధ భరితమని ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే గాని, కౌన్సిలర్ చేసిన అభివృద్ధి ఏం లేదని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి సమస్యలను చూసి పరిష్కరించాలని సూచించారు.

**హామీలు ఏవి..?**



**మహమ్మద్ అలీ -కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు పరకాల**

పురపాలక సంఘం పరిధిలోని 14వ కౌన్సిలర్ ప్రాంతంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలకు పనులేవని కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలీ ప్రశ్నించారు. జెండా గద్దె కట్టిస్తానని రహదారులు అభివృద్ధి చేస్తానని ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గతంలో ఉన్నట్లుగానే సమస్యలు అపరిష్కన్నదంగా ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన రాయపర్తి పిఎసిఎస్ డైరెక్టర్ ఎదుల ఉపేందర్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మరణించగా మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళ్లర్పించి, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి దయాకర్‌రావు పరామర్శించారు. ఆయనతో పాటు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నరసింహచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్‌లు సంకినేని ఉప్పలయ్య, సూదుల దేవేందర్, కునుసోతు సరితసజ్జన్, టిఆర్ఎస్ నాయకులు, వీరునాయక్, కత్తి రవీందర్ శ్రీనివాస పాల్గొన్నారు.

## పురావస్తు శాఖ పరిశీలించాకే పనులు చేయాలి

**- బిజెపి నేతలు డిమాండ్**

పరకాల, జనవరి 24, ప్రభాతవార్త

పరకాల ఖబరస్థాన్‌లో 8 నెలల క్రితం శివలింగం బయటపడడంతో పురావస్తు శాఖ పరిశీలన చేశాకే అక్కడ పనులు చేయాలని బిజెపి పరకాల పట్టణ శాఖ నేతలు డిమాండ్ చేశారు. అక్కడ ప్రహారీ గోడ నిర్మాణం చేస్తుండడంతో మంగళవారం పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అక్కడికి వెళ్లి పనులు నిలిపివేయడం జరిగిందన్నారు. దీంతో మసీదు కమిటీ అధ్యక్షుడు యాకూబ్ వచ్చి పురావస్తు శాఖ పరిశీలన అనంతరమే నిర్మాణం చేస్తామని పోలీసుల ఆదేశాలను పటిస్తామని తెలిపారని బిజెపి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ ప్రబారి దేవనూరి మేఘనాథ్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు నాగెల్లి రజిత, సీనియర్ నాయకులు మారేడుపల్లి భాస్కరచారి, ముత్యాల దేవేందర్, గిరిజన మోర్చా అధ్యక్షులు పాలకుర్తి ప్రతాప్, ఓబీసీ అధ్యక్షుడు గోనెల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి

పరకాల, జనవరి 24, ప్రభాతవార్త



పద్మశాలి కులదైవం శ్రీమార్కండేయుని జయంతిని మంగళవారం పరకాలలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పద్మశాలి భవన్‌లో ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి సందర్భంగా మార్కెండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, కోశాధికారి రాచర్ల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు దార్ల కుమారస్వామి, క్యాథం సమ్మయ్య, మేరుగు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు మెండు రవీందర్, పట్టణ అద్యక్షులు బాసాని దయాకర్, గౌరవ అధ్యక్షులు మార్త బిక్షపతి, చిట్స్ అధ్యక్షులు రాచర్ల అశోక్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మంత్రి రాజేందర్, కౌన్సిలర్ పోరాండ్ల సంతోష్, నామాల రాజయ్య, ఆడెపు కుమారస్వామి, మంతెన సంతోష్, వావిలాల రాజయ్య, దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణ కోసం కరాటే

**ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

రాయపర్తి, జనవరి 24, ప్రభాతవార్త



ఆత్మరక్షన కోసం కరాటే పోటీలు దోహదపడుతాయని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బాలికల దినోత్సవ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని ఆయన సూచించారు. విద్యారినబునీలకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, కేజీబీవీ స్పెసల్ ఆఫీసర్ బుర్ర కవిత, ఉపాధ్యాయులు బి.లక్ష్మికాంత, బి.స్వరూప, బి.శైలజ, యు సంధ్యారాణి, జి.విజయ, డి.జోష్ణ, టి.కనకలక్ష్మి, బి.వనిత, బి.పద్మ, జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి

**-బాలికలతో కరాటే విన్యాసాలు చేసిన మంత్రి ఎర్రబెల్లి**

**- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బాలికలు అన్ని రంగాల్లో రాణించి వారి అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలకలో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం, చెన్నూరులో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దయాకర్ రావు బాలికలతో కలిసి విన్యాసాలు చేశారు. బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే ఉపయోగపడుతుందన్నారు. బాలికలను అభినందించారు. బాలికలకు జాతీయ బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలకు సమాజంలో సమాన అవకాశాలు, సమానత్వం, సంరక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. బాలికల విద్యకు ముఖ్యమంత్రి కేసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకంగా రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేశారని తెలిపారు. బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆడపిల్ల కడుపులో పడ్డప్పటి నుంచి పెద్దయి పెళ్లి చేసుకొని తల్లి అయ్యేవరకు ప్రతి దశలో అమ్మగా అన్నగా, మేనమామగా తోడు ఉంటూ చేయూతనందిస్తోందని అన్నారు. ఆడపిల్లలపై దాడులు చేసిన వారు. అమానుషంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటోందని, వారి రక్షణకు షీ-టీమ్స్, భరోసా కేంద్రాలు, సఖీ సెంటర్లు పెట్టి అండగా నిలుస్తోందని అన్నారు. మరోసారి బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# హన్మకొండ వార్త

## మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు.

మన ఊరు- మన బడి పనుల అభివృద్ధిపై కలెక్టర్ అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఇంజనీరింగ్, జిల్లా విద్యాశాఖ అధికారులతో మండలాల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పనులు వేగవంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనులు అభివృద్ధి, సాంకేతికి విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు. ఆలస్యంపై అధికారులు సమన్వయంతో మోడల్ స్కూల్స్, ఉపాధిహామి పనులను మండల స్పెసల్ ఆఫీసర్లు, సర్పంచ్‌లతో సమన్వయము చేసుకొని పనులు త్వరగా పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని ఈ నెల 30వ తేది వరకు పూర్తి చేసి పూర్తి అయిన పనులను వెంటనే బిల్ పేమెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, డీఈవో ఎండి. అబ్దుల్‌హై, ఎంఎంబి కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఈఈలు, డీఇలు, ఎఇలు, ఎంఇవోలు, ఎంఎన్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ ఈ నెల 31న కమలాపూర్ మండలం, గూడూరు గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేటిఆర్ కమలాపూర్ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. మంత్రి కేటిఆర్ ప్రధానంగా గూడూరులో మహాత్మ జ్యోతిబాసపూలే, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవాలు, కుల సంఘ భవనాలను ప్రారంభిస్తారని అన్నారు. పాఠశాల ఆవరణంలో సుందరీకరణ పనులను, కాంపౌండ్‌లో మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. మంత్రుల పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బందోబస్తు, కాన్వాయ్, హెలిప్యాడ్, బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 26న వసంత పంచమి వేడుకలు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

సరస్వతీ మాత పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 26న వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు సరస్వతి మాత టెంపుల్ వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య, సోమలక్ష్మిలు తెలిపారు. మంగళవారం హనుమకొండ కాకతీయ కాలనీలో రామగిరి సోమలింగం గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పెండ్యాల గుబులు వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంతంలోని రాయగూడెం మాతానగర్‌లో సువిశాల ప్రాంగణంలో శ్రీసరస్వతి మాత టెంపుల్‌ను స్వతహాగ నిర్మించి నిత్య పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సరస్వతి మాత పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 26న వసంత పంచమి వేడుకల్లో భాగంగా ఉదయం 4గంటల నుండి 6గంటల వరకు అభిషేకాలు, 6గంటల నుండి 9గంటల వరకు హోమాలు, తదనంతరం అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం నుండి సామాన్య భక్తులకు దర్శనాలు ఉంటాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## నాయిని సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పట్టణంలోని 59వ డివిజన్ నుండి పలువురు నాయకులు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ నయీంనగర్‌లోని నాయిని రాజేందర్‌రెడ్డి స్వగృహంలో నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మొహమ్మద్ సైఫ్, సందీప్, సాయికృష్ణ, జీవకిరణ్, శివకుమార్, అజయ్, వివేక్, శ్రీసాయి, వసంత్, ప్రణయ్, రాజ్‌కుమార్, సతీష్, సమీర్, మహమ్మద్, రబ్బాని, అజీజ్, నవీద, శివమణి, రోహిత్, చరణ్, రాకేష్, స్వీఎన్, యశ్వంత్, నౌమాన్, ఇషాక్, మధుసూదన్, శివాజీ, వాసు, అమీర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌లో పాల్గొన్న చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పిఆర్ఎస్ అనే శాసన పరిశోధన సంస్థ దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభ్యుల కోసం ఢిల్లీ రఫి మార్గ్‌లోని కన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా అనే సమావేశ మందిరంలో దేశ, రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య వ్యవహారాలపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ కార్యక్రమంలో పలు ముఖ్యమైన అంశాలపై జరిగిన సెమినార్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

## మూడుచోట్ల కంటి వెలుగు శిబిరాలు

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలో ఈనెల 25 నుండి మూడు చోట్ల కంటి వెలుగు శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆ పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. ప్రస్తుతం ఈ పిహెచ్‌సి పరిధిలో రెండు కేంద్రాల్లో మాత్రమే కంటి పరీక్షలు కొనసాగుతుండగా నేటి నుండి అయోధ్యాపురం, చంద్రుగూడెం, దామరవంచ ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించనున న్నట్లు తెలిపారు. కంటివెలుగు ప్రారంభించిన నాటి నుండి మంగళవారం వరకు 524 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 108 మందికి కంటిఅద్దాలు పంపిణి చేసినట్లు తెలిపారు. ప్రజలు కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ బాలికల దినోత్సవం



**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో జాతీయ బాలికల దినోత్సవం జనవరి 24 సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ మాధవి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేవించి మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు మానవతా దృక్పథం కృషి చేయాలని పిలుపునిచ్చారు.జాతీయ బాలికల దినోత్సవం ప్రతీ సంవత్సరం జనవరి,24 న నిర్వహించబడుతుంది. సమాజంలోని బాలికల సంరక్షణ,హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశములపైన ఈ బాలికల దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. సమాజంలో ఆడపిల్లలు వివక్షతకు, నిర్లక్ష్యానికి, లైంగిక వేధింపులకు గురి అవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఆడ పిల్లలకు ఎలాంటి ఆపదలు,సమస్యలు ఎదురైనా ధైర్యంగా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 మరియు పోలీస్ -100 హెల్ప్ లైన్‌లకు ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు.పాఠశాల హెచ్.ఎం.మాధవి మాట్లాడుతూ నేటి ఆడపిల్లలే రేపటి అమ్మలు,నేటి ఆడపిల్లను వద్దనుకుంటే రేపటి సమాజమే అమ్మలేని అనాధ అవుతుందని తెలిపారు. ఆడపిల్లను పుల్లనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం,ఆడపిల్లే దేశానికి గర్వ కారణం అని తెలియజేశారు.అనంతరం బాలికలచే బాలికల రక్షణ,సంరక్షణల గురించి ప్రతిజ్ఞ చదివించారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది రూపారాణి, రాజేష్, వాణి, రాదిక, అరుణ, సుజాత, విజయలక్ష్మి, పద్మ, నరేందర్, సురేష్ కుమార్, రవీందర్ రెడ్డి, భాస్కర్ , రఘుపతి పెడ్డి, శ్రీనివాస రావు మరియు కరాటే మాస్టర్ రచ్చ శ్రీను, బాబు, బాలబాలికలు పాల్గొన్నారు.

# కంటివెలుగు కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటి డీఎంహెచ్‌వో



**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మికంగా డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్ తనిఖీ చేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ముందుగా కంటివెలుగు నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ రోజు ఎంత మంది నమోదు చేసుకున్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కంటి పరీక్ష ల్యాబ్‌ను గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సైటును బాగా చూస్తున్నారా ఆప్తాలమిక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఎంత మందికి కళ్లజోళ్లు ఇస్తున్నారు కంప్యూటర్ నమోదు చేసే ఆపరేటర్‌ను అడిగారు. కంటి వెలుగుకు ప్రజలు వచ్చేవిధంగా అవగాహన పరిచే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేవిధంగా చేయాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేసేవిధంగా చేయాలన్నారు. క్షయ కుష్టువ్యాదులు నమోదు చేసేవిధంగా సిబ్బంది పాటుపడాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, పవన్‌కుమార్, వనమాల, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ రవీందర్, స్టాఫ్‌నర్సు సబిత, నరేష్, ఆప్తాలమిక్ ప్రసన్నజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సాయికృష్ణ, చాణిక్య, ఏఎంలు సరస్వతి, భవాణిలు ఉన్నారు.

# చిరుధాన్యాల సాగుతో అన్నదాతలకు ఎంతో మేలు



**నల్లబెల్లి, జనవరి, 24, ప్రభాతవార్త**

చిరుద్యానాల సాగుతో అన్నదాతలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి ఆర్.పరమేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలోని రైతు వేదికలో స్థానిక సర్పంచ్ చింతపట్ల సురేష్ అధ్యక్షతన అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంలో భాగంగా రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వ్యవసాయాధికారి ఆర్ పరమేశ్వర్ మాట్లాడుతూ రైతు సోదరులు రానున్న రోజుల్లో వరి మొక్కజొన్న, మిరప పంటల వైపు మొగ్గు చూపకుండా చిరు ధాన్యాలైన జొన్న, సజ్జలు, రాగులుతో పాటు పప్పుదినుసుల పంటలు పండించినట్లయితే ఆర్థికంగా రైతన్నలకు ఉపయోగపడటంతో పాటు ప్రజలకు భలవర్ధకమై ఆహారాన్ని అందించిన అన్నదాతులగా ఉంటారన్నారు. చిరుధాన్యాలతో అధిక దిగుబడులు రావడంతో పాటు కీటకాలతోని ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. అనంతరం మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాలలో చిరుధాన్యాల సాగుపై భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు గోనెల నరహరి, పెరుమాండ్ల బాబు, పోలెపెల్లి నర్సింహారెడ్డి, బచ్చు వెంకపన్న, గుజ్జ సంపత్‌రావు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడుదాం

**- తెలంగాణ ర్త్రాష అధ్యక్షులు రాయల చంద్రశేఖర్**



**నెక్కొండ, జనవరి 24, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో తీసుకువస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్యమై, సంఘటితంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) వరంగల్ జిల్లా జనరల్ కౌన్సిల్ మాడా అశోక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయినటువంటి వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని అభివృద్ధి పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో , రైతాంగం ఆత్మహత్యలు అరికట్టడంలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో రైతులు నష్టపోతుంటే, ప్రభుత్వాలు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అరికట్టకుండా మొద్దు నిద్రపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాలు అరికట్టకుండా చోద్యం చేస్తున్నాయని తీవ్రంగా ఆక్షేపించారు. పాలకులు వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారీ కంపెనీలకు కట్టబెట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొత్తపెల్లి రవి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బీ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో కరాటే తరగతులు ప్రారంభం

నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో మంగళవారం కరాటే తరగతులను స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ప్రారంభించారు. రాణిలక్ష్మిబాయ్ ఆత్మరక్ష, ప్రసిక్షా కార్యక్రమంలో భాగంగా కరాటే తరగతులను కస్తూర్బాలో నిర్వహిస్తున్నట్లు కరాటే కోచ్ విజయ్‌కుమార్, పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణి రుద్రమ దేవిలా ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి సునిత, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా కేటాయింపు

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



గురిజాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా కోటి 30 లక్షలు కేటాయించారని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. గురిజాల గ్రామంలో కేసీఆర్ ఉద్యమ సమయంలో పల్లె నిద్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు.గురిజాల గ్రామం ఉద్యమ సమయంలో అక్కున చేర్చుకొని ఉద్యమానికి చేయూత నిచ్చింది.అట్టి గ్రామం మీద ప్రత్యేక దృష్టిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు వేయడం కోసం కోటి 30 లక్షలు రూపాయలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి మరియు ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చారు.అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించబోయే రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోమల్ల జేయక్క-గోపాల్ రెడ్డి, ఎంపీపీ మోతే కళావతి-పద్మనాభ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆకుల రమేష్, సర్పంచ్ గొడిశాల మమత సదానందం, ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్, క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి, ఉపసర్పంచ్ మంచిక హరీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, ఆర్ఎస్ఎస్ చైర్మన్ అన్న రాజమల్లు, మండల కమిటీ సభ్యులు బండారి చిన్న వెంకటేశ్వర్లు, గౌరవ వార్డు సభ్యులు ముదురు కోమల రమేష్, కొక్కు రాంరాజ్, పత్రి రజిని అశోక్, ముంచింపుల ప్రమీల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్‌లో పేరెంట్స్ స్పోర్ట్స్‌మీట్

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



బాలాజీ టెక్నోస్కూల్‌లో పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఆటలే ఆరోగ్య రహస్యం, ఆనందానికి మార్గం,ప్రతి రోజు ఒక గంట ఆటలు ఆడేవారు ఎలాంటి జబ్బులు దరిచేరవని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు.లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్ లో పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమ ప్రారంభ సభలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆటలు తల్లిదండ్రుల మధ్య సుహృద్భావన కలిగించి మంచి స్నేహ వాతావరణాన్ని కలిగిస్తుందని,ఆటల్లో గెలుపొందడమే ముఖ్యంకాదని ప్రతి ఒక్కరూ పాల్గొని మీమీ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని వారన్నారు.స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా చైర్మన్ విద్యార్థుల గౌరవవందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నోస్కూల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రోజూ ఒక గంటపాటు యోగా చేస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.చేయి చేయి కలిపి ఆడండి దేశ ప్రగతికి పాటుపడండి అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైనా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.రెండు రోజుల ఈ పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు 26వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యయుని, ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## చిరుద్యానాల సాగు ఎంతో లాభం

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

వాణిజ్య పంటలే గాకే చిరుధాన్యాల పంటలు సాగు చేయడం రైతులకు ఎంతో లాభదాయకమని నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్‌వర్మ అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంలో భాగంగా మండల కేంద్రం చెన్నారావుపేటలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వివిధ రకాల చిరుధాన్యాల వంటలను రుచి చూశారు. అనంతరం ఏడిఎ మాట్లాడుతూ ఈ పంటల సాగు లాభాలే కాక ఆరోగ్యంగా ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రస్తుతం జీవన శైలిలో చిరుధాన్యాలైన సజ్జలు, కొర్రలు, పచ్చజొన్నలు, సామలు, అరికెలు ఎంతో ఎన్నో రకాల పోషక పదర్థాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, పత్తినాయక్‌తండా సర్పంచ్ జాటోతు స్వామినాయక్, రైతు సభ్యులు టేకల స్వరూప, బాలుసింగ్, ఎఇవోలు స్మిత, సంపత్, రఘుపతి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై మండిపడిన ప్రజాప్రతినిధులు..!

**-శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఎంపీడీవో, తహాసీల్దార్ సూచన**
**-మండలంలో ఎదెచ్ఛగా గుడుంబ అమ్ముతున్న పట్టింపు ఏది?**
**-త్రాగునీరు, కరెంటు సమస్యలు పెండింగ్ పెట్టాడంపై అసంతృప్తి**
**-5జీపీలలో పనులకు నిధులు మంజూరు అయినట్లు టిఆర్ఎఈ వెల్లాడి**
**-ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి సభ అంగీకారంతో ఏకగ్రీవ తీర్మాణం**
**-అందకం కలిస్తేనే మండల ప్రగతి అని ఎంపీడీవో ప్రసాద్**




**తాడ్వాయి, ప్రభాతవార్త :**
గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున మండల సభ నిర్వహించారు. మొదటగా వ్యవసాయ శాఖ అధికారి జైసింగ్ మాట్లాడారు. మండలంలోని గ్రామాలలో ఈ ఖరీఫ్ సీజన్‌లో తెగుల్లు వ్యాపించకుండా పంటలు సాగుబాడి జరిగాయి అన్నారు. అంతేకాకుండా వర్షపాతం కూడా పంటలకు అనుకులంగానే కురిసింది అన్నారు. ఇంకా ఏమైన సమస్యలు ఉన్నట్లైయితే అధికారుల దృష్టికి తెవలన్నారు. అనంతరం 4 శాఖల అధికారులు విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడారు. అనంతరం మండలం పరిధిలోని గ్రామాలలో కరెంటు పెండింగ్ పనులు మిగిలయని తాడ్వాయి, కామరం, నర్స పురం, వెంగలపురం గ్రామాల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు దపాలుగా కరెంటు సమస్యలను మండల స్థాయి అధికారి దృష్టికి తెచ్చాము అన్నారు. అయినప్పటికి అధికారులు కాలయాపన చేస్తున్నారు అన్నారు. అనంతరం త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారి పట్టింపు లేకుండా చేస్తున్నాడు అన్నారు. పలు దపాలుగా చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు అన్నారు. ఇదీ ఇలా ఉండగా మండలంలోని గ్రామాలలో గుడుంబ కాస్తున్నారు అని దీనిపై పట్టింపు ఏది అని ప్రశ్నించారు. ఎక్సైజ్ అధికారులు మండల సభకే రావడం లేదు అన్నారు. అదే విధంగా త్రాగునీరు, కరెంటు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఐదు గ్రామ పంచాయతీలలో రోడ్ల పనులకు గాను నిధులు మంజూరి అయినట్లు టిఆర్ఏఈ బిక్షపతి తెలిపారు. ఎంపీడీవో ప్రసాద్, తహాసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమస్యలు శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని, గోడవలకు దిగితే పరిష్కరం కావు అని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే పనులు అవుతాయి అన్నారు. అధికారులు కూడా నిర్లక్ష్యం చేయోద్దు అన్నారు. మండలంలోని గ్రామాలలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి భూములు అనుకూలంగా ఉన్నాయని ఇందుకోసం రైతులు, సర్పంచ్‌లు ముందుకు రావాలని అన్నారు. దీనికి గాను సభ అంగీకరించి ఏకగ్రీవంగా తీర్మాణించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ మెంబర్ దిలవార్‌ఖాన్, కాటపురం ఎంపీటీసీ మెడిశెట్టి జయమ్మ, బిరెల్లి ఎంపీటీసీ ఇర్స వడ్ల భావని, నర్లపురం ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్, ఎంపీపీ గొద్ది వాణిశ్రీ, ఆమె అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రంమలో గొనేపెల్లి, కాటపురం, నర్సా పురం, వంగపురం, లింగలా, అంకంపెల్లి, కామరం, తాడ్వాయి గ్రామాల సర్పంచులు ఐటిడిఏ టిడిపిఓ మల్లేశ్వరి, ఐకేపి ఏపీఎం లక్ష్మీదుర్గా, సహాకారం సంఘం సీఈఓ స్వాతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్, ఐవీఏఈ ప్రశాంత్, అడవి శాఖ ఎఫ్ఆర్ఓ కృష్ణవేణి, లేటనరి డాక్టర్ భాగ్యలక్ష్మి, తాడ్వాయి కొడిశాల వైద్యధికారులు బిఎంఓ సంజీవరావు, ఎంపీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంటలో ఆయుర్వేద వైద్య శిబిరం

**వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆయుర్వేద వైద్యులు డా. మహబూబ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారితో పాటు 10 మంది పక్ష వాతం, ఫిట్స్ తదితర దీర్ఘకాలిక రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డా. మహబూబ్ పాషా మాట్లాడుతూ ఆయుర్వేదంతో దీర్ఘ కాలిక రోగాలను నయం చేయ వచ్చునని అన్నారు. ఆయుర్వేద మందులతో రోగులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రికి వచ్చి ఎలాంటి జబ్బుల కైనా మందులను తీసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ వైద్య




శిబిరంలో ఏఎన్ఎం అనురాధ, ఆశా కార్యకర్తలు రాణి, లలిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబుతో కలిసి మతిస్థిమితంలేని వివాహిత అదృశ్యం

**గార్ల, జనవరి24 ప్రభాతవార్త:**
పెళ్ళిచేసుకున్న భర్త కాపురానికి తీసుకపోకపోవడంతో మానసికంగా కృంగి మతిస్థిమితం కోల్పోయిన మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన నకిరెకంటి అజిత తనబాబుతో ఇంటి నుండి అదృశ్యమైనట్లు తండ్రి మునగాల రాములు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న మంగళవారం ఒకప్రకటనలో



తెలిపారు. గత 5యేండ్ల క్రితం నల్లగొండజిల్లా నకిరెకల్ మండల బాపుసాయినగర్‌కు చెందిన నకిరెకంటి శ్రీకాంత్‌తో వివాహం జరిగి కుమారుడు సంతానం కలిగినట్లు తెలిపారు. భార్యభర్తల మద్య గొడవతో గత3సంవత్సరాలుగా రాంపురంలోని తల్లిదండ్రుల ఇంటి వద్దనే ఉంటుంది. భర్త తీసుకపోకపోవడంతో కూతురు మానసిక క్షోభకు గురై మానసిక రుగ్మతతో బాధపడుతుందని, దీనికితోడు కొద్దిరోజుల క్రితం భర్త కోర్టువిడాకుల నోటీసులు పంపగా మరింత మానసికంగా కృంగి పోయిందని, ఈనెల23న తన బాబును తసుకొని ఇంటి నుండి అదృశ్యమైంది. ఇరుగు పోరుగు వారిని, చుట్టుప్రక్కల వెతికి బంధువుల ఇండ్లకు ఫోన్‌ద్వారా విచారించినా ఆచూకి తెలియలేదని తండ్రి పెర్కొని అందించిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ములుగు వార్త

## డిసిసిబి చైర్మన్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ములుగు, జనవరి 24, ప్రభాతవార్త :**
డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు కాలుకు గాయం కాగా వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఐలోని గ్రామంలోని ఆయన స్వగృహం లో పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, నాయకులు కావటి మల్లయ్య, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హత్‌జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయండి

**గార్ల, జనవరి24 ప్రభాతవార్త:**
ఈనెల26న మండల పరిధి రాంపురం పంచాయితీ పులిగుట్టతండా గ్రామం నుండి ప్రారంభకానున్న హాత్ సే హాత్‌జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్, పిసిసి జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసి అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జోడోయాత్రను ప్రారంభించనున్నారని తెలిపారు. ముందుగా రాంపురం సమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాం సందర్శించడం జరుగుతుందని అందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక నెహ్రూసెంటర్‌లో ఉదయం జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అచ్చటి నుండి జోడోయాత్రలో పాల్గొనాలని కార్యకర్తల, నాయకులకు సూచించారు.

## రామాలయ ప్రగతికి అభివృద్ధి బాటలు

**-అందరూ సహాకారిస్తేనే అభివృద్ధికి దోహదం**
**-ఏ సమస్య ఉన్న కమిటీ దృష్టికి తెవాలి**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
మండలంలోని కాటపురం గ్రామంలో రామాలయం అభివృద్ధికి ప్రగతి బాటలు వెద్దామని గ్రామస్తులు అంతా ఒక నిర్ణయనికి వచ్చి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డిడ్డి మోహన్‌రావు, ఉపాధ్యక్షులుగా కుసమ వెంకటేశ్వర్లు, ముస్రాతి రమేష్, ప్రధాన కార్యదర్శి గండు నరేష్, సహాయ కార్యదర్శులు మలీకార్జున చారి, మెడిశెట్టి మల్లయ్య, కోశాధికారి గడ్డం రాజుకుమార్, సహాయ కోశాధికారి కాయిటి బ్రహ్మాచారి, 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 7న రామాలయ అభివృద్ధి కోసం ఎన్నిక కాబడిన కమిటీ సమావేశం జరుగుతుంది.

## నేటి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గార్ల, జనవరి24 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో బుధవారం మద్యాహ్నాం విద్యార్థులు, యువకులతో కలిసి నిర్వహించనున్న ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహాశీల్దార్ ఈ.రాము మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు, ప్రతిఒక్కరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నిషేధిత మావోయిస్టు సానుభూతిపరుడు అరెస్ట్

### కరపత్రాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం

### డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, సిఐ రంజిత్ రావు వెల్లడి

**కాటారం, జనవరి 24, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని బొప్పారం క్రాస్ వద్ద కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఓవ్యక్తి ద్విచక్ర వాహనం(బాక్సర్) బైక్‌పై ఉదయం 10:30 నిమిషాల సమయంలో అనుమానాస్పదంగా వస్తూండడంతో పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈవిషయమై కాటారం డిఎస్‌పి గద్దం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ధర్మారావు మండలం నంది మేడారంకు చెందిన పోలం రాజయ్య అను వ్యక్తి ప్రస్తుతం మిషన్ భగీరథ వాటర్ స్కీం హెల్పరుగా పని చేస్తున్నట్లు తెలిపారు. తనకు చిన్నప్పటి నుండి మావోయిస్టు విప్లవ భావాలకు ఆకర్షితుడై సుమారు 12, 13సంవత్సరాల చిన్న వయసులోనే దేవుని కమాండర్‌గా పెద్దపల్లి దళం నందు పని చేసి పెళ్లి చేసుకున్న తర్వాత దుమ్మాటి అర్జున్ అలియాస్ నాగన్న అతని భార్య నిర్మల కమాండ్‌గా ఉన్న పెద్దపెల్లి దళంలో చేరినట్లు, పెద్దపల్లి దళంలోని కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ కూడా పని చేశాడని అతనితో పరిచయం ఏర్పడి ఆరె నెలలు పని చేశాక వరంగల్, కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ప్రొటెక్షన్ ప్లాటూన్‌లో కమాండర్ జగన్ వద్ద చేరినట్లు, ప్రొటెక్షన్ కమిటీ లీడర్లు రక్షణ కల్పిస్తూ అదేవిధంగా వారికి వివిధ ప్రాంతాలకు తరలించుటకు ఉపయోగపడి, దళ మెంబర్‌గా పని చేసినప్పుడు 12బోర్ రైఫిల్ ఇచ్చారని తెలిపినట్లు వెల్లడించారు. నవంబర్ 2002 సంవత్సరంలో లొంగిపోయి ధర్మారంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇల్లు కట్టుకొని వ్యవసాయం చేస్తూ నివసిస్తున్నట్లు తెలిపారు. భూమిలో ఎలాంటి పంటలు పండక ఆర్థికపరమైన సమస్యలు ఏర్పడి కుటుంబ పోషణకు ఇబ్బంది కావడంతో సమస్యలు భరించలేక పాతకాలం నాటి నిషేధిత మావోయిస్టు పార్టీలో కలువాలని పార్టీ కోసం పని చేయాలని నిర్ణయించుకొని సుమారు నాలుగు నెలల క్రితం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో కలవాలని పార్టీ కోసం పని చేసినట్లు ప్రస్తుత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌కు ఫోన్ చేసి మాట్లాడి పెద్దపల్లి జిల్లాలో పరిస్థితుల గురించి అడిగి పార్టీకి పని చేయడానికి అడుగగా రాజిరెడ్డి మాటలకు ఆకర్షితుడై ప్రస్తుత ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని పార్టీని బలోపేతం చేయడం కోసం ఒప్పుకున్నట్లు తెలిపాడన్నారు. అప్పటి నుండి కంకణాల రాజిరెడ్డి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా నిషేధిత పార్టీ ఉద్యమ స్ఫూర్తిగా సాహిత్యంవ కరపత్రాలు,మందుగుండు సామాగ్రి పంపించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు మావోయిస్టు రిక్రూట్‌మెంట్ కోసం తెలిసిన కొంతమందిని పార్టీ భావజాలాలకు ఉన్న వ్యక్తులను ప్రోత్సహించే పార్టీ కోసం పని చేయాలని సిద్ధమైనట్లు తెలిపారు. కాగా కంకణాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు సామాగ్రితో తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుకు వెలుతుండగా పోలీసుల తనిఖీల్లో విప్లవ సాహిత్యం, ఆరు కరపత్రాలు, మందుగుండి సామాగ్రి, నాలుగు జిలెటిన్స్ స్టిక్స్, నాలుగు డిటోనేటర్స్ దొరికినట్లు అదేవిధంగా వారి వద్ద నుండి మొబైల్ ఫోన్, కవాసకి కంపెనీకి చెందిన బాక్సర్ బైక్ పంచుల సమక్షంలో స్వాధీన చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈసమావేశంలో డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుతో పాటు సిఆర్‌పిఎఫ్ అధికారి, కాటారం ఎస్ఐలు సిహెచ్ శ్రీనివాస్, దాసరి సుధాకర్, కొయ్యూర్ ఎస్ఐ వి.నరేష్, హెడ్ కానిస్టేబుళ్లు వెంకన్న, శ్రీనివాస్, రవీందర్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





# విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

**రాయపర్తి, జనవరి 24, ప్రభాతవార్త**



గ్రామ సంఘాల సహాయకులు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ వీవోఏలను హెచ్చరించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని బృందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం వేణు ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులకు నెలసరి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళా ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించుటలో నిర్లక్ష్యం తగదన్నారు. క్రమం తప్పని సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే అకౌంటింగ్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు లావాదేవీలను నమోదు చేయాలని సూచించారు. గ్రామైక్య సంఘాల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశం ఏపిఎం వేణు, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, అనిల్‌స్వామి, మండల సమైక్య ప్రతినిధులు వివిధ గ్రామాల వీవోఏలు ఆకుల స్రవంతి, రోజా, మమత, కత్తి స్రవంతి, సుభద్ర, పద్మ, జ్యోతి అరుణ, లలిత కొండేటి సుమన్, బిర్రు దయాకర్, రేవతి, రమాదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి సేవలను ప్రయాణీకులు వినియోగించుకోవాలి

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు

**మహబూబాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:**

నిత్యం ప్రయాణీకుల కోసం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ డిపో నుండి వెళ్తున్న బస్సులను ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసి డిపో ఆవరణలో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్టాండు ఆవరణలో సిసి నిర్మాణం చేయడం జరిగిందని, అంతేకాకుండా ప్రయాణీకులు ఇతర ప్రాంతాలకు దైవదర్శనానికి, విహార యాత్రలకు వెళ్లాలనుకునేవారికి బస్సులను అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సతీష్, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ రాథోడ్ డిపో సిబ్బంది లక్ష్మయ్య, హన్మంతరావు, శ్రీనివాస్, ఈఎస్ చారి, ఎవి. చారి, ఎంఎస్ రెడ్డి, సింగారెడ్డి, విజె మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎవరికి వారే యమునా తీరే...!

### 'ఐనవోలు'లో సన్నగిల్లుతున్న బిజెపి...

### నాయకుల మధ్య సమన్వయ లోపం...

**ఐనవోలు, జనవరి 24, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ మొదలగు జిల్లాల్లో ప్రజలను ఆకర్షిస్తూ ప్రజాధరణ పొందుతూ అధికార పార్టీకి దీటుగా బిజెపి పార్టీని బలోపేతం చేస్తున్న తరుణంలో హన్మకొండ జిల్లాలోని ఐనవోలు మండలంలో మాత్రం అందుకు భిన్నంగా నాయకుల తీరు ఎవరికి వారే యమునా తీరే...అన్న చందంగా మారింది.ఇప్పుడిప్పుడే మండలంలో కాస్తో కూస్తో యువత బి జెపి విధి విధానాలు నచ్చి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో ఇక్కడి నాయకుల మధ్య సమన్వయ లోపం వల్లనే పార్టీ సన్నగిల్లుతుంది అనడానికి ఎలాంటి సందేహం లేదు.పార్టీ బలోపేతానికి ఎప్పటికప్పుడు కార్యకర్తల సమావేశాలతో వారికి దిశనిర్దేశం చేయాల్సిన నాయకులే నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం.ఇదిలా ఉండగా కాంగ్రెస్ నుండి బిజెపిలోకి తీర్థం పుచ్చుకొని వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బడా నేత వర్గానికి చెందిన నాయకులే మండలంలో పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు చేయకుండా చెలామణి అవుతున్నారని ఆ పార్టీ నాయకులు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు. రాజకీయ విశేష అనుభవం ఉన్న జిల్లా నాయకులు సైతం మండలంలో ఉన్నప్పటికీ వారికి పార్టీ కార్యక్రమాల విషయాల్లో పెద్దగా ప్రాధాన్యత కల్పించక పోవడంతో ఆ నాయకులు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం.క్షేత్ర స్థాయిలో పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు అందిపుచ్చుకునే దిశగా అవగాహన కల్పించడంలో ఆ పార్టీ నాయకులు విఫలమయ్యారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.దీంతో ప్రజలకు పార్టీ దూరమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పకనే చెప్పవచ్చు.ఇదే అదునుగా భావించిన అధికార పార్టీ యువతను ఆకర్షించే ప్రయత్నం చేయడంతో పాటు నాయకులు సైతం పక్క దారి పట్టే అవకాశాలు లేకపోలేదు.ఇప్పటికైనా జిల్లా,రాష్ట్ర నేతలు ఐనవోలు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపి పార్టీని సమన్వయం చేయకపోతే రాబోయే ఎన్నికల్లో బిజెపి ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉండవచ్చునని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



### ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

**కురవి, జనవరి 24, ప్రభాతవార్త:**

మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి గుగులోతు పద్మావతి అధ్యక్షతన ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఎంపీడీవో, ఎంపీవో పనితీరును మార్చుకొని గ్రామ పంచాయితీలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను గ్రామ కార్యదర్శులు వసూలుచేసేవిధంగా చూడాలన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీరు సమస్య లేకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, తహశీల్దారు ఇమ్మాన్యుయల్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

**పోచమ్మమైదాన్, జనవరి 24, ప్రభాతవార్త**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగరం 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, పెంతకోస్తు చర్చ్ సంఘం పోచమ్మమైదాన్ వారి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానికులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు, డివిజన్ ముఖ్య నాయకులు యేసెఫ్ రాజ్, జన్ను ప్రశాంత్ జన్ను నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటా నూతన జాయింట్ సెక్రెటరిగా తిరుపతిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్**

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) జాయింట్ సెక్రెటరిగా మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డిని ఎన్నుకున్నారు. 2023 జనవరిలో ఆటాలోని 16 బోర్డ్ ఆఫ్ ట్రస్టీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన సభ్యులు నాలుగేండ్ల పాటు ఆ పదవిలోనే కొనసాగనున్నారు. మహబూబాబాద్‌కు చెందిన తిరుపతిరెడ్డి ఎన్నిక కావటం పట్ల మహబూబాబాద్ ప్రాంతంలోని ఆయన మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.హర్షం వ్యక్తం చేసినవారిలో డోలి సత్యనారాయణ, ఎం. మల్లయ్య, మద్దినేని గుట్టయ్య, ఉన్నారు.






# అంగరంగ వైభవంగా శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు

## పాల్గొన్న మేయర్, పద్మశాలి కులపెద్దలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్‌లో పద్మశాలి కులదైవమైన శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా కాశిబుగ్గలోని శ్రీ మార్కండేయ దేవాలయం నుంచి నగరమంతా ఘనంగా మార్కండేయ శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి మంగళహారతులతో స్వాగతం పలికి కుల పెద్దలు ఈగ మల్లేశం, పద్మశాలి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, కులపెద్దలు విచ్చేసి శోభాయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కులదైవం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఇలాగే పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గుండేటి నరేందర్ కుసమ సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, గోరంట్ల రాజు, బాంబుల కుమార్, పద్మశాలి సంఘాల నాయకులు, మోక్షారామం ఫౌండేషన్ రామా శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



ఖిల్లా వరంగల్,ప్రభాతవార్త:
పట్టణంలోని శివనగర్‌లో పోప రాష్ట్ర కార్యాలయంలో పద్మశాలి కుల ఆరాధ్య దైవం భక్తమార్కండేయ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పోప రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ ఆయన మహత్యమును, జీవిత చరిత్రను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోప వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ధర్మపురి రాజగోవింద్, గోషికొండ సుధాకర్, మాటేటి అశోక్ కుమార్, కోశాధికారి భైరి శ్యాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మెరుగు సుభాష్, సంతోష కుమార్, రమేష్, శ్రీధర్, కిరణ్, కుల బంధువులు, పాల్గొన్నారు.

# కరెంటు బిల్లులలో ఎసిడి బాదుడు తొలగించాలి

ఖిల్లా వరంగల్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరుతో సామాన్య ప్రజలపై ఎసిడి భారం వేయడంపై వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న ఆధ్వర్యంలో మంగళవారం 37వ డివిజన్ లైన్‌మెన్ ఉపేందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అభివృద్ధి చార్జిల కింద ప్రతి ఒక్క మీటర్ మీద రెండు వేల నుండి పదిహేను వేల రూపాయల వరకు అదనంగా వసూలు చేయడం జరిగిందని, అధిక బిల్లులు రావడం వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎసి ప్రభాకర్ రెడ్డి, రఘు, తోట ప్రభాకర్, గోకె బేణు, భాస్కర్, రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ భారత్ పేద ప్రజలకు వరం

## దేశంలోని ఏ రాష్ట్రంలో నైనా ఈ భీమా వర్తింస్తుంది

## ఆయుష్మాన్ భారత్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త జనవరి 24:
భారతీయ జనతా పార్టీ దేశ స్థాయిలో ప్రతిస్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పేద ప్రజలకు వరం అని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యభీమా ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని ప్రజతకు బిజెపి ఆద్వర్యంలో ఉచితంగా అందించడానికి డివిజన్ కేంద్రాల్లో ఆన్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రదాని నరేంద్ర మోది పేద ప్రజలకోసం ప్రవేశ పెట్టిన ఆయుశ్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకంతో దేశంలోని యే రాష్ట్రలోనైనా ఐదు లక్షల భీమా వర్తిస్తుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరొకి కార్డు వస్తుందని ఈ కార్డుతో సమారు 167 రకాల జబ్బులకు వర్థిస్తుందని తెలిపారు. రాష్టంలోని ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు రాష్ట్రం వరకు మాత్రమేనని కాని ఆయుష్మాన్ భారత్ లాంటి భీమా పథకాలు దేశంలోని అన్ని ఆష్త్రాల్లో చేల్లుబాటు అవుతుందని అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోడానికి వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 24డివిజన్లలో ప్రతి ఒక్క డివిజన్‌లో మూడు రోజుల పాటు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ తదనంతరం ప్రత్యేక కేంద్రం అందుబాటులో ఉంచుతామని దీనిక డివిజన్ స్థాయిలోని ప్రతి ఒక్క బూతు స్థాయి అధ్యక్షుడు స్థానిక ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వచ్చేల చూడాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

## లర్నింగ్ కర్వ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్తాపక అధ్యక్షుడు సుబ్బు



కమలాపూర్ ప్రభాతవార్త :
జాతీయ బాలల దినోత్సవం సంధర్బంగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం లర్నింగ్ కర్వ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్తాపక అధ్యక్షుడు సుబ్బు ఆద్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో ఆడపిల్లలకు వివాహాలు చట్టరీత్య నేరం అని, చిన్నతనంలో వారు ఎలాంటి సమస్యలు వచ్చినా అవగాహన లేక జీవితాలను నాశనం చేసుకుంటారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని వారి నడవడికలపై ప్రత్యేక దృష్టి సారించాలని అప్పుడే అన్నారు.

# బిఆర్ఎస్‌తోనే పద్మశాలీ కులస్తుల అభ్యున్నతి

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశక్ రెడ్డి

కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 24:
బిఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశక్ రెడ్డి అన్నారు. శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహంచిన వేడుకలకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మార్కండయ్య ఋషి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఇన్నేల్ల పాలనలో యేప్రభుత్వం పద్మశాలీలను పట్టించుకోలేదని కెసిఆర్ మాత్రమే ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడని

మండలంలోని పద్మశాలీ కులస్తులకు కుల సంఘభవనం తో పాటు మార్కండేయ మందిరం ఏది కావాలన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లి నిర్మానానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ బిడ్డగా కడుపులో పెట్టుకుని ఆదరించాలని ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు వస్తే కచ్చితంగా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు భైరి దశరథం, ప్రదాన కార్యదర్శి పులికంటి రాజెందర్, ఉపాద్యాక్షులు దాసి శంకరయ్య, సభ్యులు చేరాలు, సారంగం, వావిలాల మురళి, తౌటం సధాకర్, వెల్ది రాము, కూచన దుర్గా ప్రసాద్, ఆడెపు విజయ, అభివృద్ది కమిటి సభ్యులు బొప్ప శివ శంకర్, మెందు రమేశ్, మార్గం బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాదుల భారిన వీది కుక్కలు



నడికూడ,ప్రభాతవార్త:
వీది కుక్కలకు సోకిన వింత వ్యాదులు ఆందోళనకు గురి చేస్తుంది. ఇలాంటి వ్యాది భారిన పడిన కుక్కలకు శరీరం మొత్త ం గజ్జిలాగ సోకి చర్మం ఊడిపోతున్నాయి. పుండ్లు వ్యాపించి నల్ల రంగుతో కూడిన మచ్చలు ఏర్పడుతున్నాయి. నడికూడ మండలంలోని గ్రామాలలో ఇలాంటి వ్యాదులు సోకిన కుక్కలు రోడ్ల వెంబడి వీదుల వెంబడి తిరుగుతూ దర్శనమిస్తున్నాయి. ఇలాంటి తెలియని వ్యాది భారిన పడిన కుక్కలను చూసి ఏదైనా వైరస్ సోకిందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చిన్న పిల్లలను భయటకు పంపడానికి కూడా తల్లిదండ్రులు భయపడుతున్నారు. పాలకులు, అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులువద్దిరాజురవిచంద్ర జన్మదిన సందర్భంగా వరంగల్ పోచమ్మమైదాన్ జంక్షన్‌లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ మేయర్‌రిజ్వానా షమీమ్ మసూద్ హాజరయ్యారు. అనంతరం అభిమానులు బాణసంచా పేల్చి భారీ కేక్ కట్‌చేసి పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఓరుగల్లు నాయి బ్రాహ్మణ పరపతి సంఘం తరుపున సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కుడా ఇంజనీర్ బోలుగొడ్డు శ్రీనివాస్, ఓరుగల్లు నాయి బ్రాహ్మణ ఉపాధ్యక్షులు సతీష్, తెలంగాణ ఉద్యమ కారుడు భూక్య మోతీలాల్, బీఆర్ఎస్ నాయకులు బొల్లికొండ విజయలక్ష్మి, పావని, రవిచంద్ర యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

# టిడిపి యువగళం పాదయాత్రతో నూతన ఉత్తేజం

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవింద్

వరంగల్ ప్రభాతవార్త జనవరి 24:
తెలుగు దేశం పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినం సంధర్బంగా యువగళం పాదయాత్ర పేరుతో నాలుగు వేల కిలోమీటర్లు చేపట్టనున్న పాదయాత్రతో తెలుగు యువతలో నూతన ఉత్తేజం కలుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. హద్రాబాద్ లోని పార్టీ కార్యాలయంలో యువగళం పాదయాత్ర పోస్టర్ విడుదల కారక్రమంలో వరంగల్ జిల్లా నుండి చిలువేరు రవిందర్ తెలుగు తమ్ముల్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు కష్టాల పాలు అవుతున్నారని, నిత్యవసర ధరలతో పాటు సమస్తం పెంచి కార్పోరేట్ సంస్థలను పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణలో సామాన్య ప్రజానీకం బతికే రోజులు లేవని కరెంటు బిల్లు, మధ్యం ధరలు, ఒకటేమిటి సర్వం పెంచి తెలంగాణను దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కాంద్రాతి శ్రీకాంత్, గ్రేటర్ వరంగల్ ఉపాధ్యాలక్షులు ఠాగూర్ గణేశ్ సింగ్, టిడిపి సీనియర్ నాయకులు శిరబోయిన రాజు, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు పోతరాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలి

**కలెక్టర్ శివలింగయ్య**

**ఘనంగా జాతీయ బాలికల దీనోత్సవం**

**జనగామ,జనవరి 24, ప్రభాతవార్త;**
బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జనగామ జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దీనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వెడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి కలెక్టర్ శివలింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బాలికలకు జాతీయ బాలికల దీనోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ..నేటి యువతరంలో బాలురులతో పాటు సమానంగా బాలికలు పోటి పడతున్నారని, జిల్లా బాలికలు సైతం ఉన్నాత స్థానాల్లో ముందుకు సాగాలని పలు సూచనలను తెలిపారు. అనంతరం జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ అధికారిణీ జయంతి ఆధ్వర్యంలో కలెక్టర్ తనచాంబర్‌లో బేటి బచావో బేటి పడావో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన బాలికలకు కలెక్టర్ చెతుల మీదుగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ విభాగం అధికారి గౌసియా బెగం, ఉప్పలయ్య, ఎంపీపీ కళింగరాజు, ప్రత్యేక అధికారిణి రాణీ, స్వప్న, విజయలక్షీ, ఉపాధ్యయులు తదితరులు ఉన్నారు.



# కేజీబీవీలో ఘనంగా బాలికల దినోత్సవం



**జనగామ రూరల్, జనవరి 24, ప్రభాతవార్త;**
చౌడారం కజీబీవీలో మంగళవారం జాతీయ బాలికల దీనోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి ముఖ్యతిథిగా పాల్గొని విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. అలాగే బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జిల్లాకు తల్లిదండ్రులకు పెరుతీసుకరావాలని తెలియజేశారు. అనంతరం బాలికలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ విభాగం అధికారి గౌసియా బెగం, ప్రత్యేక అధికారిణి రాణీ, ఉపాధ్యయులు ఉన్నారు.

# రోడ్డు సౌకర్యం కల్పించాలి




**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి**

ఏటూర్‌నాగారం, జనవరి 24, ప్రభాతవార్త:
చిన్నబోయినపల్లి నుంచి ఐలాపూర్ గ్రామం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి మోరె లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఏటూర్‌నాగారం మండల అధ్యక్షులు కోగిల బాలు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కొండాయి, దొడ్ల, మలాల్య, ఐలాపూర్ గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు, మరియు అత్యవసర సమయంలో వైద్యం కోసం రోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు. కాంట్రాక్టర్లు రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే నాణ్యతా ప్రమాణాలతో చేపట్టా రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామస్థుల సహకారంతో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, రవితేజ, స్వామి, శివ, కేశవ్, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుక



**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**
బుట్టాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో హెడ్‌మాస్టర్ సునార్కాని నరసింగరావు ఆధ్వర్యంలో సర్పంచ్ కావిరి పద్మ, చిన్ని కృష్ణ చేతులమీదుగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకుని సర్పంచ్ చేతులమీదుగా కేక్ కట్ చేయించి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. ఆడపిల్లలు మంచి నడవడికతో ఉన్నత విద్యాఅవకాశాల దిశగా ముందుకు సాగుతూ తల్లిదండ్రి, సమాజకం గర్వించేలా ప్రతి ఆడపిల్ల క్రమశిక్షణతో మెలిగి, భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలన్నారు. ఆడపిల్ల అంటే ఒక తల్లి, ఒక చెల్లి, ఒక అమ్మగా అన్ని పనులను తానై నిర్వహిస్తుందని అన్నారు. ఆడపిల్లల రక్షణకై ఎన్ని చట్టాలు వచ్చినా ఎక్కడో ఒక చోట అమ్మాయిలు పురుషాధిక్య అధిక్యతకు లోనవుతున్నారని అన్నారు. సూర్యచంద్రులు ప్రకృతికి ఎంత అవసరమో మానవాళి మనుగడకు మహిళా జాతి అంతే అవసరంవని, వారినికాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆమె కొనియాడారు. మహిళల కోసం అందుకే ఈ రోజు బాలికలకు ముఖ్యమైన రోజు అని, ఈ బాలికల ముందు కేక్ కట్చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా బాలికలకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సునార్కని నరసింగరావు, సర్పంచ్ కావేరి పద్మ, చిన్నికృష్ణ, స్థానిక ఉపాద్యాయులతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# తోట కొమురమ్మకు నివాళులు



**చిల్పూర్,జనవరి 24, ప్రభాతవార్త;**
చిల్పూర్ మాజీ సర్పంచ్ తోట రాజయ్య తల్లి కొమురమ్మ మరణించడంతో ఏమ్మెల్యే రాజయ్య మంగళవారం కొమురమ్మ భౌతికకాయానికి ఘననివాళులను అర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈకార్యక్రమంలో ఏంపీపీ బొమ్మిశేట్టి సరిత, బాలురాజ్, శ్రీధర్ రావు, చిల్పూర్ మండల వాసులు, తదితరులు ఉన్నారు.

# ముగిసిన డబుల్ బెడ్‌రూమ్ ఎంపిక



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 24, ప్రభాతవార్త;**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామలంలో మంగళవారం డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక ప్రకీయను నిర్వహించి ఎంపికను పూర్తి చేశారు. ఈకార్యక్రమానికి తాసిల్దార్ పూల్‌చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం సముద్రాల గ్రామలంలో 72 మందిలో లాటరిలో 40 డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులను ఎంపికలు పూర్తైరట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండె విమల, నర్సయ్య, సుగుణా, వెంకటేష్, ప్రసాద్, సురేష్, తదితరులు ఉన్నారు.

# నల్లబాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన




**జఫర్‌ఘడ్, జనవరి 24, ప్రభాతవార్త;**
బదిలీలా ప్రమోషన్లలలో పండిత పీఈటీలను అప్డేట్ చేయకపోవడంతో మంగళవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నల్లబాడ్జిలతో నిరసనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూబదిలీలా ప్రమోషన్లలలో పండిత పీఈటీలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్రీయ పాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణా రాష్ట్ర జిల్లా అధ్యక్షులు ములకనూరి శంకర్, పీఈటీ యాదగిరి, కరుణాశ్రీ, ఉమా, మహేశ్వరి, తదితరులు ఉన్నారు.

# పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

**-రెండు కోట్ల 70 లక్షలతో పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర**



**టేకుమట్ల, జనవరి 24, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మారుమూల పల్లెలు, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కృషి చేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ 25 లక్షల రూపాయలతో గర్మిళ్ళపల్లి 25లక్షలు, వెంకట్రావుపల్లి బి 15 లక్షల, బోర్నపల్లి ఐదు లక్షలు, ద్వారకపేట 15లక్షలు, రామకృష్ణాపూర్ వి 15 లక్షలు, వెలిశాల 15 లక్షలు, పంగిడిపల్లి ఐదు లక్షలు పెద్దంపల్లి 20లక్షలు ఆశిరెడ్డిపల్లి 15లక్షలు, టేకుమట్ల 10లక్షలు రామకృష్ణాపూర్ టి 10లక్షలు అంకుషాపూర్ 25లక్షలు సోమనపల్లి 20 లక్షలు గ్రామా పంచాయితీ భవన నిర్మాణానికి 25 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టేందుకు సర్పంచుల ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేద పండితుల మంత్రోచ్చరతో సుమారు రెండు కోట్ల 70లక్షల రూపాలయలతో సిసి రోడ్లు భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో సర్పంచులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో మారుమూల పల్లెలో మౌలిక వసతులు కల్పన కురూప కల్పన చేశారని, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉన్నాయని, దేశంలోని ఇతర రాష్ట్రాలన్ని తెలంగాణ అభివృద్ధి వైపే చూస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత సిసి రోడ్లు, వైంకుఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామీణ యువతను ప్రోత స్రహించే కోసం క్రీడా మైదానాలు ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ వర్గాల పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అర్హులైన దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి, ధళిత బంధు, వస్తాయా ఎద్దులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా, రైతులు పండించిన పంటలు గిట్టుబాటు మద్దతు ధర కల్పించడం కోసం ఐకెపి కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రైతు రుణమాఫీ, రైతు భీమా, పేదింటి ఆడ పిల్లల పిల్లలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, గర్భిణీ స్త్రీల పౌష్టికాహారము, ప్రసవ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకు ప్రభుత్వ వాహనం ఉపయోగిస్తూ, తర్వాత కెసిఆర్ కిట్టు, 13వేల రూపాయల ఆర్థికంగా చదువుకోవడం కోసం అందిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గం డ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి పోతన వేణి ఐలయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకూనూరి తిరుపతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కంటి ఉమేందర్రావు, ఎంపిడివో పనస అనిత, పంచాయితీ రాజ్ డిఈ ఆత్మారావు, ఏఈ రాజయ్య, ఎంపిఓ సురేష్, రాఘవపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, గర్మిళ్ళపల్లి సర్పంచ్ నల్లబెల్లి రమారవీందర్, వెంకట్రావుపల్లి బి సర్పంచ్ నేరెళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ద్వారాకపేట సర ్పంచ్ అడగాని లతా రామారావు, వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, ఆశిరెడ్డిపల్లి, సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలత సురేష్, టేకుమట్ల సర్పంచ్ పొలాల సర్వోత్తమ్‌రెడ్డి, అంకుషాపూర్ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ యాదవ్. సోమనపల్లి సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునిత రఘు, వెంకట్రావుపల్లి బి ఎంపిటిసి పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, గర్మిళ్ళపల్లి ఎంపిటిసి ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, పంగిడిపల్లి ఎంపిటిసి గంధం వజ్రా సారయ్య, మదనపల్లి ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డిపేట ఎంపిటిసి బిక్కినేని అనిత సంపత్‌రావు, భారత రాష్ట్ర సమితి మండల నాయకులు అందెల నరేష్, తోట గట్టయ్య, కొండ్ర ఓదేలు, రాజ్ కుమార్, రాజు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డు మెంబర్లు భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా



**చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట మంఘళవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పెంచిన చార్జీలను వెంటనే రద్దు చేయాలని, వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి వికలాంగుల చైర్మన్ కొడారి సారయ్య ఎంపిటిపి దబ్బేట అనిల్ పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, సీనియర్ నాయకులు చిలకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షులు శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అల్లకొండ కుమార్ నాయకులు మార్కండేయ, చిలుముల రాజ మౌళి, తిరుపతి పసుల సురేందర్, వలబోజు నరేష్, శనిగరపు మొగిలి, దాసరపు సాంబయ్య గిన్నారపు సదానందం, బుర్ర కరుణాకర్, అంకం శివరామకృష్ణ పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం**



**మహముత్తారం, జనవరి 24, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మాహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. మంగళవారం మహముత్తారం పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని పలు గ్రామాల యువతకు సిఆర్‌పిఎఫ్ 58వ బెటాలియన్ బి కంపెనీ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్, షటిల్ కిట్లను అదేవిధంగా కస్తూరిభా, జెడ్పీహెచ్‌ఎస్, జీలపల్లి, యామన్‌పల్లి ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు, పెన్నులు, జామెట్రీ బాక్స్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రమేష్, సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## స.హ చట్టానికి తాడిచర్ల కార్యదర్శి తూట్లు....?

**-నెలలు గడుస్తున్నా సమాచారం ఇవ్వని వైనం**

**-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**మల్హర్‌రావు, ప్రభాతవార్త**

పాలనలో పారదర్శకత, జవాబుదారి తనంతో పాటు ప్రజలకు ప్రశ్నించే తత్వంతో పాటు వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సామాన్యుడి చేతితో వజ్రాయుధంగా చెప్పుకునే స.హ చట్టాన్ని తాడిచర్ల పంచాయితీ కార్యదర్శి బుట్టదాఖలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన తాడిచర్లలోని డేంజర్ జోన్ పరిధిలో 2019 నుంచి 2022 వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన ఇండ్ల సంఖ్య ఎంత, డిమాండ్ రిజిస్టర్‌లో నమోదు చేసిన ఇండ్ల వివరాలు, పన్ను చెల్లించిన రసీదులను సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ ప్రకారం పూర్తి సమాచారం ఇవ్వాలని ఇదే గ్రామానికి చెందిన ఓ బాధితుడు 26.09.2022న పంచాయితీ కార్యదర్శికి దరఖాస్తూ చేస్తున్నట్టుగా తెలిసింది. కాగా సహ చట్టం ప్రకారం నెల రోజుల వ్యవధిలో భాధితునికి ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా రేపుమాపు అంటూ దాటవేస్తూ నాలుగు నెలలు గడుస్తున్నా సమాచారం ఇవ్వకుండా పంచాయితీ కార్యలయం చుట్టూ తిప్పించుకుంటున్నారు. బాధితుడు కాగ ఈ నెల 2న భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లుగా తెలిసింది. దీంతో కలెక్టర్ కార్యాలయం నుంచి బాధితునితోపాటు జిల్లా పంచాయితీ కార్యాలయానికి సిపార్సు లేఖ పంపారు. అయినప్పటికి బాధితునికి కోరిన సమాచారం అందకపోవడం గమనార్హం.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త**

పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పద్మశాలి ఆరాధ్య దైవం మార్క ఒడేయ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్, పద్మశాలి సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు కట్కూరి నరేందర్‌లు మార్కండేయ చిత్రపటానికి పూలమలాలలు వేశారు. అనంతరం చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సామాల రమేష్, సహాయ కార్యదర్శి సామల ధనుంజయ, కోశాధికారి సామల రాజేందర్, ఆడిట్ సభ్యుడు చిప్ప విశ్వనాద్ సంఘం సభ్యులు నాగుల రమేష్, క్యాంతం మార్కండేయ చింతకింది దశరథం, సామల కృష్ణస్వామి సామాల యాదగిరి లకుమ్, చంద్రమౌళి, దొంత శ్రీనివాస్,లక్ష్మయ్యపాల్గొన్నారు.

## శాంతినగర్‌లో వింత ఆకారంలో గొర్రె పిల్ల జననం



**చిట్యాల, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో వింత ఆకారంలో గొర్రె పిల్ల జన్మించింది. గ్రామానికి చెందిన ముష్క ఆగయ్య యాదవ్‌కి చెందిన గొర్రెకి వింత గొర్రె పిల్ల జన్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఏనుగు నోరును పోలి ఉండి గొర్రె పిల్ల జన్మిచడంతో గ్రామస్తులు వింతగా తిలకిస్తున్నారు. పశువైద్య అధికారికి వింత గొర్రె పిల్లను చూపించగా అది సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు చెప్పారు. ఈ సంఘటన మండలంలో వింతతోపాటు, ఆందోళన కలిగిస్తుంది.

# మెరుగైన వేతన ఒప్పందంను అమలు చేయించుటకు కృషి



*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 19 శాతం సాధించటం జరిగిందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి మాధవనాయక్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5,1 గనుల వద్ద మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించగా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి ఎస్ పవన్‌కుమార్, భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, బ్రాంచీ కార్యదర్శి వి సుజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవనాయక్ మాట్లాడుతూ జేబీసీసీఐ సమావేశంలో జరిగినటువంటి పరిణామాలను కార్మికులు గమనించటం జరిగిందని, బొగ్గు గని కార్మికులకు 11వ వేతన సవరణ ఉండదని కార్మిక సంఘాలు రాజకీయ ఎజండాతో దుష్ప్రచారం చేయటం జరిగిందని, ఈ క్రమంలో బీఎంఎస్ మాత్రం 11వ వేతన ఒప్పందం సాధిస్తామని కార్మికులకు భరోసా కల్పించామని అన్నారు. మినిమం గ్యారెంటి బెనిఫిట్ 19 శాతం సాధించటంలో బిఎంఎస్ అగ్ర నేత లక్ష్మారెడ్డి పెద్దన్న పాత్ర పోషించటం జరిగిందని అన్నారు. ఒక రోజు కూడా సమ్మె జరగకుండా 11వ వేతన ఒప్పందంను అమలు చేయించిన ఘనత బీఎంఎస్‌కు దక్కుతుందని, ఈ క్రమంలో కార్మికులు గనుల వద్ద సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. రానున్న రోజులలో కార్మికుల పక్షాన నిలబడి మెరుగైన వేతనాలు సాధించటంలో బీఎంఎస్ ముందుంటుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు 25 వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా 10 వేల కోట్ల అప్పులతో ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు 930 చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం కేవలం 430 చెల్లిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతుండగా టీబీజీకేఎస్ గౌరవ అద్యక్షురాలు కవిత మాత్రం సింగరేణిలో ఎక్కువగా వేతనాలు చెల్లించటం జరుగుతుందని ప్రకటించటం ఎంత వరకు సమం జసమని ప్రశ్నించారు. బొగ్గు బ్లాకుల వేలం సంబందించి 2015లో పార్లమెంట్ చట్ట సభకు మద్దతు ఇచ్చిన టిఆర్‌ఎస్ ఇప్పుడు కేంద్రం ప్రవేటీకరణ చేస్తుందని ప్రచారం చేయటం సరికాదన్నారు. తాడిచర్ల బొగ్గు గనులు ఎందుకు ప్రవేట్ పరం చేశారో చెప్పాలని, అట్టి కాంట్రాక్టర్ ఎవరో కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణుకుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, బత్తుల స్వామి, ఎండి యూసుప్, ఒరం లక్ష్మన్, డి నారాయణ, కటకం శ్రీనివాస్, రమేష్, రఘుపతిరెడ్డి, గట్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి



*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని కృష్ణకాలనీ పరపతి సంఘం ఆద్వర్యంలో చెవిటి, మూగ విద్యార్థులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు భాగవతం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పేరాల రవి, కోశాధికారి కుసుమ క్రిష్ణమోహన్, ఉపాద్యక్షుడు అడ్డగట్ల శ్రీధర్ పాల్గొన్నారు. అదే విధంగా 8 ఇంక్లయిన్ కాలనీలో శ్రీ భార్గవ పద్మశాలి సంఘం ఆద్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో శ్రీ భక్త మార్కండేయ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు మాటేటీ శ్రీనివాస్, పేరాల వెంకటేశం, కోశాధికారి శేరు కుమారస్వామి, జిల్లా అద్యక్షుడు గోనే భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ, నర్సయ్య, అడ్డగట్ల శ్రీధర్, కుసుమ క్రిష్ణమోహన్ తదతరులు పాల్గొన్నారు.



# సింగరేణి జీఎంను కలిసిన నిర్వాసితులు



*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావుకు భూ నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. స్థానిక జీఎం కార్యాలయంలో ఫక్కిర్‌గడ్డ, ఆకుదారివాడకు చెందిన నిర్వాసితులు కలసి వినతి పత్రం అందజేశారు. 2015 నుండి తమ భూములను తీసుకున్న సింగరేణి సంస్థ నేటి వరకు నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తుందని, దీంతో తమ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని వాపోయారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని కోరగా 10 రోజులలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, నాయకులు ఆకుదారి మమతరాయమల్లు, కోల రాయమల్లు, బుర్ర కుమారస్వామి, భీముని మహేందర్, బౌతు రాయమల్లు, సెగ్గెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*



బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాంరెడ్డి మాట్లాడుతూ బాలికలు అన్ని విధాలుగా ఎదగాలని, మగవారితో సమానంగా చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పట్టుదలతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని, తల్లిదండ్రులు, తోబుట్టువులతో అన్యోన్యంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ రాంచందర్‌రావు, బార్ అసోసియేషన్ అద్యక్షులు శ్రీనివాసచారి, స్పెషల్ ఆఫీసర్ జివి లక్ష్మి, అద్వకేట్‌లు ప్రియాంక, వేశాల రవీందర్, సురేందర్ పాల్గొన్నారు.

# వైస్ షర్మీల ఆద్వర్యంలో చేరికలు

*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*



వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మీల ఆద్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ ఆద్వర్యంలో గణపురం మండలంకు చెందిన పలువురు నాయకులు చేరారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ షర్మీల గణపురం మండలంకు చెందిన సదయ్యతో పాటు ఇతరులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కస్తూరి రమేష్, దొండపాటి మధుకర్‌రెడ్డి, నరేష్, సంతోష్, రంజిత్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్, రమేష్‌నాయక్, సతీష్ పాల్గొన్నారు.

# ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

*భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త*

ఆర్టీసి ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని వరంగల్ డిప్యూటి రీజినల్ మేనేజర్ కృపాకర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్‌లను మంగళవారం అభినందించారు. గత 15 సంవత్సరాల నుండి ప్రమాదరహితంగా వాహనాలు నడిపి సురక్షిత ప్రయాణం ప్రయాణికులకు అందించిన డ్రైవర్‌లను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో వివాహ, శుభ కార్యక్రమాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిపో మేనేర్ ప్రతిమారెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.



# మార్షల్ ఆర్ట్ మానసిక స్థైర్యానికి దోహదం చేస్తుంది

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మార్షల్ ఆర్ట్ మానసిక స్థైర్యానికి, శారీరక దారుడ్యానికి దోహదం చేస్తుందని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేము సాంబయ్య గౌడ్ అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని జెడ్పిఎస్(బొంద బడి)లో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 30 రోజులు శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా కరాటే మాస్టర్ జానీ బ్లాక్ బెల్ట్ థర్డ్ డౌన్, మహేష్ బ్లాక్ బెల్ట్ సెకండ్ డౌన్‌లు సామూహికంగా ఏర్పాటు చేసిన ఉచిత



కరాటే శిక్షణ కార్యక్రమానికి మున్సిపాలిటీలో లీడర్, సీనియర్ నేషనల్ కరాటే ఛాంపియన్ వేముల సాంబయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ రమేష్ బాబు, వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థైర్యాన్ని నింపడానికి, వ్యక్తిగత రక్షణకు, క్రమశిక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ యొక్క ఉచిత శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి. శ్యాంసుందర్, ఏ రమాదేవి, ఎస్. సనీత, ఏ. రవీందర్, ఎం. మురళి, బి. సుజాత, బి. ఉమాదేవి, పిఈటీ డి. శ్రీలత పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

## బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్

**హసన్ పర్తి ప్రభాతవార్త జనవరి 24:**

హసనపర్తి మండలం గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ శివాలయంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నగర మేయర్ పాల్గొని మార్కండయ్య ఋషి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ ఇన్నేళ్ల పాలనలో యేప్రభుత్వం పద్మశాలీలను పట్టించుకోలేదని కెసిఆర్ మాత్రమే ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడని అన్నారు. మండలంలోని పద్మశాలీ కులస్తులకు కుల సంఘభవనం తో పాటు మార్కండేయ మందిరం ఏది కావాలన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లి నిర్మానానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ బిడ్డగా కడుపులో పెట్టుకుని ఆదరించాలని ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు వస్తే కచ్చితంగా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అనుమండ్ల వాధ్యాసాగర్, నల్ల సత్యనారాయణ, కనుకుంట్ల సతీష్, వలస జ్ఞానేశ్వర్, ఎలిగేలి వెంకటేశ్వర్లు, నల్ల గోపి, పోరండ్ల వెంకటేశ్వర్లు, కేదాసి వెంకటేశ్వర్లు, సత్తూరి సంతోష్, నల్ల రాజు, నల్ల కిరణ్, కనుకుంట్ల మనోహర్, తలకొక్కుల మల్లయ్య, గుండా యుగెందర్, చెన్నూరి రాంచందర్, తదితరులు నాల్గొన్నారు.

# ప్రభుత్వాలు యువత ఉపాదిపై నిర్లక్ష్యం : సీపిఐ

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త:**

దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత ఉపాదిపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం సీపిఐ మండల సమితి సమావేశం రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించగా జిల్లా కార్యదర్శి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయవాదంతో హిందుమతం పేరుతో ప్రజల మద్య చిచ్చు పెట్టి వైద్య, విద్య రంగాలను పూర్తిగా పేదవారికి అందని ద్రాక్షగా మారిందని వ్యవసాయ రంగం సబ్సిడిలను కేంద్ర ప్రభుత్వం వదిలేసి ప్రవేట్ రంగానికి అప్పగించే కుట్రలను రైతాంగం తిరుగుబాటు వల్ల ఆగిపోయిందని జాతీయ గ్రామీణ ఉపాది చట్టం కేంద్ర బడ్జెట్‌లో కోత విదించడం వల్ల కూలీ పనులు దొరకక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మంచాల రమ, జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్ర రెడ్డి, మంచాల తిరుపతి, గొర్రెబాబు, టేకుమట్ల కుమారస్వామి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు పండిట్‌లకు పదోన్నతులు కల్పించాలి

**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**



తెలుగు పండిట్‌లకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళవారం మధ్యాహ్నం సమయంలోన పండిట్ జయశ్రీ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేసి ఇతర ఉపాధ్యాయుల్లాగా వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. బాషాపండితులకు పీఈటీలకు ఈ షెడ్యూల్‌లో పదోన్నతులు ఇవ్వకుంటే 9, 10వ తరగతులకు బోధన తరగతి పేపర్ మూల్యాంకణం నిలిపివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహాచార్యులు, విష్ణువర్ధన్‌రావు, ఊర్మిళ, సుహాసిని, ఇంద్రసేనారెడ్డి, ఊరుగండ్ల రమేషన, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ మండలం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కనకాల సదానందం నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామి సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు సోలరాజు గణపతి, సోల రవి, వేణు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లా యిగూడెం గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అబ్బనాపురం నర్సింహచారి తల్లి లక్ష్మీబాయి. అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షులు జినుకల కనకమల్లు, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, సదయ్య, మైనార్టీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, వీరన్ననాయక్, ఇంద్రసేనారెడ్డి, బాషబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ టిడిపి గ్రామ కమిటి ఎన్నిక

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో టిడిపి నూతన గ్రామ కమిటిని మంగళవారం ఏర్పాటు చేశారు. బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అడుప నర్సింగరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డిల ఆధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా గుండెబోయిన బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా కుక్కల సాంబయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, ఎండి. జానుమియా, చింతకింది అజేందర్, ఎండిబాషుమియా, రాజాలు, నాంపెల్లినర్సయ్య, శీలం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ఎన్ఆర్ఐ తెలుగు సంఘం సహాయ కార్యదర్శిగా తిరుపతి రెడ్డి

**మహబూబాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:**



ఇటీవల మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన డా॥ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి ఎన్ఆర్ఐ తెలుగు సంఘం అమెరికా సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. దీంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని తన మిత్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ మన ప్రాంతంలో ఎన్ఆర్ఐ తిరుపతి రెడ్డి అనేక సామాజిక సేవలు చేయాలని కోరారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**మరిపెడ, జనవరి 24, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం శివ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాన్ని పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు మారుకొండ శ్రీనివాస్, వీరస్వామి, మాసబత్తిన సతీష్, నాగేందర్, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, గణేష్, వెంకన్న, సంజయ్, పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులను ఆదుకోవాలి



**మరిపెడ, జనవరి 24, ప్రభాతవార్త:**

కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్నలు అన్నారు. మంగళవారం మండలంలోని ఎద్చుర్ల గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు సాంఘీకంగా, ఆర్థికంగా, రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాకయ్య, వెంకన్న, లక్ష్మయ్య, నగేష్, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగులో టాస్క్‌ఫోర్స్ దాడులు




### -ఆకేరు వాగులో టాస్క్‌ఫోర్స్ దాడులు

### -5ట్రాక్టర్లు పట్టివేత : టాస్క్‌ఫోర్స్ ఎస్సై మొగిలి

నెల్లికుదురు, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ఆకేరువాగు శివారులో మంగళవారం మహాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులతోపాటు స్థానిక పోలీసులు జరిపిన దాడుల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు టాస్కుఫోర్సు ఎస్సై మొగిలి తెలిపారు. ఈ సంధర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...... అక్రమ ఇసుకను అరికట్టడానికి జిల్లా పోలీస్ అధికారి అదేశాల మేరకు బ్రాహ్మణకొత్తపెల్లి ఆకేరువాగులో టాస్కుఫోర్సు తోపాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు జెల్ల యాకయ్య, పెరుమాండ్ల మల్లేషం, దాసరి ప్రకాష్‌తోపాటు నర్సింహులపేట మండలం కౌంసల్యదేవిపెల్లి నుండి ఇసుకను తీసకుని పోవడానికి కూపన్లు ఉన్న రెండు ట్రాక్టర్లు బింగి రవి, ధారవత్ సంతోష్‌లకు చెందినవి కౌంసల్యదేవిపెల్లి నుండి కాకుండా అక్రమంగా నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపెల్లి ఆకేరువాగు నుండి ఇసుకను తరలిస్తున్న క్రమంలో పట్టుకున్న నేపద్యంలో మొత్తం 5ట్రాక్టర్లను పట్టుకు న్నామ న్నారు.



ఇందులో 3ట్రాక్టర్లను వెంటనే జిల్లా కేంద్రానికి తరలించామని, ఆకేరువాగులో మరో ట్రాక్టర్ ఇంజన్ మొరాయించడంలో సంబందిత యజమానితో మరమత్తు చేయించుకుని పోలీసులకు అప్పగించే విధంగా దృవ పత్రాన్ని తీసుకున్నట్లు తెలిపారు. మిగితా 5వ ట్రాక్టర్ పెరుమాండ్ల మల్లేషంనకు సంబందించింది తాము పట్టుకున్న క్రమంలో ట్రాక్టర్‌లోని ఇసుకను ఓ ప్రదేశంలో డంప్‌చేసి ట్రాక్టర్‌తో సహా, డ్రైవర్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మొత్తం 5ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ యాకయ్యతోపాటు పోలీసులు సురేష్, సాయికృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా ఎంపి రవిచంద్ర జన్మధిన వేడుక

నెల్లికుదురు(ఇనుగుర్తి), జనవరి 24, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర జన్మధిన వేడుకను చిన్ననాగారం యువత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా యువకులు జన్మధిన కేక్‌ను కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు గుండ్ల శరత్‌చంద్ర, సునిల్, అనీల్, వినయ్, సందీఫ్, సురేష్, రమేష్, రాజేష్, ప్రవీణ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధలను పాటించాలి - ఎస్సై జగదీష్

దంతాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త



వాహనదారులు ట్రాఫిక్ నిబంధలను పాటించాలని ఎస్సై జగదీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ప్రధానమైన గ్రామాలలో ప్రజల తాకిడి ఉండడం వలన వాహనదారులతో పాటు సామాన్య ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయమైన సంఘ టనలు చోటుచేసుకోకుండా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా మార్కేండేయా జయంతి

నర్సింహులపేట, జనవరి 24, ప్రభాతవార్త



మండల పద్మశాల సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కేండేయ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలీల ఇలవేల్పు దైవం శ్రీ భక్త మార్కేండేయుని జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని చౌరస్తాలో శ్రీ భక్త మార్కేండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్, స్థానిక ఉపసర్పంచ్ కర్ల నాగన్న, సంఘం నాయకులు శ్రీనివాస్, సుధాకర్, యాదగిరి, వెంకన్న, రవి కుమార్, ప్రజాప్రతినిధులు అలువాల శ్రీనివాస్, ముత్తయ్య, యాకన్న, నవీన్, లింగన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాదితురాలుకు చెక్కు అందజేత

దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఏరుకొండ కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాదపడుతుండగా ఖర్చుల నిమిత్తం రూపాయలు 22వేల చెక్కును బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్మోహనరావు అందజేశారు. కమలమ్మ అనారోగ్య రిత్య ఆవె వైద్య ఖర్చుల నిమిత్తం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు నాగపూరిత రాజమౌళిగౌడ్, మాజీ కార్పొరేటర్ రామలింగం, ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, బొమ్మగాని రమేష్‌గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పొగాకు దేవేందర్, గడ్డం శివకుమార్, ఏరుకల ప్రశాంత్, పవన్, స్వామి, రఘు, సీతారాములు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

నెల్లికుదురు, జనవరి 24, ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు మండలంలోని శనిగకుంట తండాలో ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్‌తో గిరిజన మహిళ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....శనిగకుంట తండాకు చెందిన గుగులోతు మంజుల (28) ఉదయం నిద్రలేని ఇంటిముందు ఉన్న రేకుల షెడ్‌మీద ఉన్న చిపిరికట్టను తీయడానికి పోగా, రేకులషెడ్‌పై నుండి ఇంటిలోకి వస్తున్న విద్యుత్ మీటర్ తీగ తగిలి ఉండటంతో ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతురాల భర్త వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డీసీసీబీ చైర్మన్‌నుపరామర్శించినఓడీసీఎంఎస్ చైర్మన్

ఖానాపురం, జనవరి 24, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు గాయపడిన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును మంగళవారం ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ డైరెక్టర్ కేదాల జనార్ధన్‌తో పాటు అయినవోలు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

దంతాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రాధమిక వైద్యారోగ్య కేంద్ర అధికారి శైలజా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాధమిక వైద్యారోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 19 నుండి ఇప్పటివరకు మండల వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న కళ్లజోళ్లను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయిరెడ్డి, చందన, బి. స్పందన, కో ఆర్డినేటర్లు చలపతిరావు, అంజయ్య, కళావతి, సుభద్ర, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తమార్కోండేయ జయంతి వేడుకలు

నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని భక్తమార్కొండేయ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షుడు బోగ వీరభద్రయ్య అధ్యక్షతన భక్తమార్కొండేయ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం మార్కొండేయ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీరభద్రయ్య మాట్లాడుతూ మార్కొండేయుడు భక్తిలో పట్టువదలని విక్రమార్కుడిలాగా మహాశివున్ని ప్రార్ధించి దర్శనం చేసుకున్నాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉడుత కేదారి బొద్దుల నర్సయ్య, ఉడుత రమేష్, రాజు, వేముల రాజు, రాంమూర్తి, గాజుల రమేష్, వేముల వైకుంఠం, నాగరాజు, రాజేందర్, కోడూరి శ్రీనివాస్, దశరథం, తదితరులు పాల్గొన్నారు.

### నారక్కపేటలో....

భక్తమార్కొండేయ జయంతి వేడుకలు మండలంలోని నారక్కపేట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వక్కలమల్లక్య, ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, పద్మశాలి పరసతి సంఘం అధ్యక్షుడు కోడూరి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు గడిదాసు రాజేందర్, కోశాధికారి మేర్గు రాజ్‌కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు చిందం కుమారస్వామి, సభ్యులు శ్రీను, శ్రీకాంత్, మోహన్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారిణి సర్పంచ్ సాయం



గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త

మార్షల్ ఆర్ట్స్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన గొడిశాల అంకితకు స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ రూ.5వేల ఆర్థికసాయ మందించారు. కుంగ్‌ఫూ తైకాÿండో రాష్ట్రసా ్థయి పోటీల్లో పాల్గొని బంగారం పతకం సాధించిన అంకిత జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కాగా ఈ పోటీలలో పాలొ ్గనేందుకు తగిన ఆర్థికస్థోమత లేని పరిస్థితిలో తమకెవరన్నా సాయం చేయాలంటూ ప త్రికల ద్వారా ఆమె వేడుకున్న విశయం తెలిసిందే. కాగా ఇందుకు స్పందించిన సర్పంచ్ రమేష్‌నాయక్ తన వంతు సాయంగా మంగళవారం అంకితకు రూ.5వేలు అందజేసారు. ఉత్తం ్ప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో జరగనున్న ఈ జాతీయస్థాయి పోటీ లకు అంకిత హాజరయే విధంగా చేయూతనిచ్చి ప్రోత్సహించేవారు ఇంకా ఎవరైనా ఉంటే ముందుకు రావాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట నూనావత్ విజయ్ ఎతో పాటు ఆ కాలనీ వాసులు పాల్గొన్నారు.




# భద్రాచలం సభకు భారీగా తరలాలి



గంగారం, జనవరి 24, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా భద్రాచలంలో నిర్వహించనున్న బహిరంగ సభకు మండలం నుండి పెద్దెత్తున తరలివెళ్లాలని ఆ కార్యక్రమ మండల ఇంచార్జి చల్ల నారాయణరెడ్డి కోరారు. బహిరంగ ్సభ నేపథ్యంలో గంగారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహి ంచిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఈ సభకు మండలం నుండి పార్టీ శ్రేణులను తరలించ ్డానికి నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పీటీసీ సభ ్యలు ఈసం రమసురేష్, వైస్‌ఎంపిపి ముడిగ వీరభ ద్రపోతయ్య, పార్టీ మాజీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, ధనసరి సారయ్య, రాదారపు కొమురయ్య, భూక్య బాలు, సోలం బాబు, సర్పంచ్‌లు సారక్క, బక్కయ్య, వెంకటలక్ష్మి మహేందర్, సమ్మయ్య, సాంబ య్య, సారలక్ష్మికాంతారావు, మహిళా నాయకురాలు ఈసం నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి వద్దిరాజును కలిసిన మున్నూరుకాపు నాయకులు

కేసముద్రం, జనవరి 24, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యుడు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజును పురస్కరించుకొని కేసముద్రం మండలానికి చెందిన మునూ ్నరు కాపు సంక్షేమసంఘం మండలశాఖ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలం నుండి ఖమ్మం తరలివెళ్లిన సంఘ నాయకులు అక్కడ ఆయన స్వగృ హంలో వద్దిరాజును కలిసి ఆయన ను ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘ నాయ కులు చందా గోపి, కముటం స్వామి, సింగంశెట్టి ఎకాంతం, రావుల మురళి, ముత్యాల శివకుమార్, కమటం శ్రీధర్, గుంజపొడుగు రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మంగపేటలో నిరుపయోగంగా పబ్లిక్ టాయిలెట్స్

**కరెంట్, నీళ్ళు సౌకర్యం కల్పించాలి. ఎంఆర్‌పీఎస్**

**మండల కేంద్రంలో బస్టాండ్ లేక ఇబ్బందులు**

మంగపేట జనవరి24, ప్రభాతవార్త

మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జనావాసం లేని ప్రాంతంలో

మరుగుదొడ్లను నిర్మించి గాలికి వదిలేశారని ప్రజల డబ్బులను వృదా చేశారని ఎంఆర్‌పీఎస్ మంగపేట మండల ఇంచార్జి గుగ్గిమళ్ళ సురేష్ మాదిగ ఆరోపించారు. మరుగుదొడ్లను నిర్మించిన అధికారులు కనీసం అక్కడ నీటి సౌకర్యం, విధ్యుత్ సౌకర్యం కల్పించకుండా వదిలేశారని వాటిని ప్రజలు ఏవిధంగా ఉపయోగించుకుంటారని ఆయన ప్రశ్నించారు.

మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ లేక పోవడం నాయకులు చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. బస్టాండ లేక పోవడంతో బస్సులు ఎక్కడ ఆగుతాయో, ఎక్కడ ఎక్కాలో తెలియక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఎక్కువగా ఎక్కడ ఉంటారో ఆప్రదేశంలో మరుగుదొడ్లను నిర్మిస్తే అందరికీ ఉపయోగ పడుతాయని ఆవిధంగా కాకుండా అధికారులు గ్రామశివారులో మరుగుదొడ్లను నిర్మించి చేతులు దులుపుకున్నారని, అక్కడ కనీసం నీళ్ళ ట్యాంకు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కరెంట్ కూడా ఇవ్వలేదన్నారు. బస్టాండ్ నిర్మించి ఆప్రదేశంలో మరుగుదొడ్లను నిర్మించాలని సురేష్ డిమాండ్ చేశారు. మంగపేట మడంల కేంద్రంలో సుమారు 10సంవత్సరాల క్రితం అప్పటి మంత్రి చందూలాల్ శంకుస్థాపన చేసిన దానిని పట్టించు కోలేదని నేటికీ మండల ప్రజల కోరిక తీరలేదని విమర్శించారు. ప్రతీ రెండు సంవత్సరాలకు



ఒక్కసారి జరిగే మేడారం మహాజాతరకు మంగపేట మండలానికి పెద్ద ఎత్తున భక్తులు ఇదే మండలం మీదుగా వెళ్ళుతుంటారు ఇక్కడ ఆగిన సమయంలో మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించి అదే ఆవరణలో అన్ని సౌకర్యాలతో మరుగుదొడ్లను నిర్మించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# సర్కారు బడిలో బాలిక దినోత్సవం



గూడూరు, జనవరి 24, ప్రభాతార్త

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో అక్కడి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలను ఘనంగా సన్మానించారు. నేటి బాలికలే రేపటి సమాజానికి విలువైన వారని బేటీ బచావో..బేటీ పడావో అనే ప్రభుత్వ నినాదాన్ని ఆచరణలో చూపించాలని వారు కోరారు. భృణ హత్యలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుమలత, ఇంచార్జి సర్పంచ్ అరుణ, వాంకుడోతు గోపినాధ్, అంగన్‌వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

# శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిద్దాం



బయ్యారం, జనవరి 24, ప్రభాతవార్త

సిపిఐ పార్టీ బలోపేతం కొరకు అహర్నిషలు కృషి చేసిన సీనియర్ నాయకుడు మండా శ్రీనివాస్ ఆశయాలను పార్టీ శ్రేణులు కొనసాగించాలని ఆ పార్టీ రాష్ట్రసమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు. దివంగత శ్రీనివాస్ 8వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని జగ్గుతండాలో ఆయన స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలలు వేసి సిపిఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల పక్షాన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, గంగరబోయిన రాజు, కలింగరెడ్డి,మందనపు రాజు, బానోతు బిచ్చా, వీరమల్లు, స్వామి, వీరన్న, రాజేశ్వరి పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా విజయ్

గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ గూడూరు మండల సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా మండలంలోని రాములుతండా గ్రామానికి చెందిన నూనావత్ విజయ్‌కుమార్ నియామకమయ్యాడు. రాష్ట్రంలోని అన్ని మండలాలలో సోషల్‌మీడియా కోఆర్డినేటర్స్‌ను నియమిస్తూ టిపిసిసి సోషల్‌మీడియా విభాగం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ విభాగంలో గూడూరుకు విజయ్‌కుమార్, కేసముద్రం మండలానికి పసుల యశ్వంత్‌లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యతోనే రాణించాలి

## అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** సమాజంలో సమస్యలను అధిగమించేందుకు విద్య ఒక్కటే మార్గమని ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యతోనే రాణించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారని సమస్యలు ఎన్నున్నా సమాజంలో రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. గతంలో కన్నా ప్రస్తుత కాలంలో కొంత మార్పు కనిపిస్తుందని, ఏదేమైనా అసమానతలు అలాగే ఉన్నాయని, దీనిపై ఉద్యమిస్తేనే తప్ప అణచివేయటం సాధ్యపడదన్నారు. విద్యతో పాటు బాలికలకు అత్యంత ప్రధానమైనది ఆరోగ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణి, జెడ్పీ అధికారి రమాదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల ప్రత్యేకాధికారి భవాని, తదితరులు పాల్గొన్నారు.

### కంటి పరీక్షలు చేయించుకోవాలి

ప్రభుత్వం ఖరీదైన కంటి పరీక్షల వైద్యాన్ని ఉచితంగా చేపడుతుందని, అందుకు ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. జిల్లా కేంద్రంలోని 18వ వార్డు అయ్యప్పస్వామి ఆలయ ప్రాంతంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని సందర్శించి పనితీరును పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజు, తహశీల్దార్ నాగభవాని, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్యాలను సాధించాలి

ఈకేవైసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖాధికారులతో ఈకేవైసి, ఆయిల్ ఫాం లక్ష్యాలపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంట సాగును పెంచాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కంటి వెలుగు కార్యక్రమాన్ని గిన్నీస్ బుక్ రికార్డులో నమోదు చేయాలి

## హన్మకొండ జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్



**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గిన్నీస్ బుక్ రికార్డులో నమోదు చేయాలని హన్మకొండ జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళ వారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని ప్రతి గడపకు చేరేలా స్థానిక నాయకులు ప్రజాప్రతినిదులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంతో మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్య మైనవని 18 సంవత్సరాలు పై బడిన యావత్తు తెలంగాణ ప్రజానీకం వినియోగించు కోవాలని అన్నారు. పేదల దృష్టి లోపాన్ని నివారించి భవిష్యత్తులో అందుత్వం లేకుండా నివారించాలని అందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తడక రాణి, జడ్పిటిసి లండిగె కళ్యాణి, ఎంపిడివో పల్లవి, ఎంపివో విమల, గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, వైద్యాధికారి హర్షని ప్రియ, ఎంపిటిసిలు మాట్ల వెంకటేశ్వర్లు, రామస్వామి, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ లబ్ధిదారుల నుండి నిలువుదోపిడి

## సమాచార హక్కు చట్టంలో బయటపడ్డ బాగోతం

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జిల్లా వినియోగదారుల సంక్షేమ మండలి సభ్యులు

### హెచ్‌పి గ్యాస్ మానుకోట ఏజెన్సీకి జరిమానా విధించిన పౌరసరఫరాల శాఖ



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** పేదలతో పాటు చిన్న, మధ్యతరగతి, ఉన్నత కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మహబూబాబాద్ హెచ్‌పి ఏజెన్సీ సంస్థ యాజమాన్యం గత కొన్ని సంవత్సరాలుగా మహబూబాబాద్ ప్రాంతంలో గ్యాస్ మొద్దులపై తన వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలులాగా కొనసాగిస్తూ ఒక్క గ్యాస్ సిలిండర్ వినియోగదారులు తీసుకుంటే ప్రభుత్వం నిర్ణయించిన ధర 1,124 రూపాయలు ఉండగా అందుకు విరుద్ధంగా 1,200 నుండి 1,300 వరకు తీసుకుంటున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. వీటిపై గతంలో కొంతమంది గ్యాస్ వినియోగదారులు హెచ్‌పి గ్యాస్ సంస్థ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన కల్పించలేదు. దీంతో జిల్లా వినియోగదారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, న్యాయవాది మామిళ్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, కార్యదర్శి ఎస్‌కె. జాని, సభ్యులు సురేందర్, సుధాకర్‌లు హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం దోపిడీని అరికట్టేందుకు గత సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి, సివిల్ సప్లై అధికారులు మహబూబాబాద్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ అక్రమ ఆదనపు వసూళ్లపై విచారణ చేపట్టగా కొంతమంది గ్యాస్ వినియోగ దారుల నుండి ఒక్కొక్క గ్యాస్ సిలిండర్ పేరుతో సిబ్బంది ద్వారా




అక్రమంగా వసూలు చేస్తున్నారనే ఋజువు కావడంతో వెంటనే సివిల్ సప్లై అధికారులు హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీపై జరిమానాలు కూడా విధించారు. ఇదిలా ఉండగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వినియోగదారుల సంక్షేమ మండలి సభ్యులు మాట్లాడుతూ మహబూబాబాద్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ సంస్థ చేస్తున్న అక్రమాలు బయటపడడంతో వెంటనే చర్యలు తీసుకొని గ్యాస్ వినియోగలకు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు



**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త:** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో మంగళవారం విదేశీయులతో భక్తులతో సందడిగా మారింది. ఆస్ట్రేలియా దేశానికి చెందిన జిమ్మీ, మిషెలు సందర్శించగా ఆలయ అర్చకులు హరిశర్మ, ఉమాశంకర్లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ఫోటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకుని పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

# సమాజంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యతోనే రాణించాలి

## అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక

## - వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్



**మహబూబాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని దగ్గర చూపు ఉన్న వాళ్లకి వెంటనే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ ద్వారా తెప్పించి ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమీషనర్ సహాయంతో జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉమాగౌరి, అంబరీష, బిందు శ్రీ, సుధీర్ రెడ్డి, కెవి. రాజు, డిప్యూటి ఇంచార్జి డెమో, రుక్ముద్దీన్, కంటి వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుని కుటుంబాన్ని కలసిన కవిత, మంత్రి, ఎంఎల్ఎ

**భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త**

సింగరేణి యువజన విభాగం రాష్ట్ర అద్యక్షుడు సిద్దిక్ షేక్ ఇంటికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డిలు వెళ్లారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ యూత్ సోషల్ మీడియా సభ్యులతో సమావేశం జరిపిన అనంతరం యూత్ ఆఫ్ సింగరేణి టీం, సిద్దిక్ షేక్ కుటుంబ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. కొత్తగా పెళ్లి అయిన సిద్దిక్ షేక్ సోదరుడు సయూద్ షేక్ దంపతులకు ఆశీస్సులు అందజేశారు.

